
కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 22, నవంబర్ 2024 16 పేజీలు

## ప్రణాళికబద్ధంగా నియోజకవర్గాల అభివృద్ధికి కృషి



2లో...

**ప్రతిపక్ష పార్టీలో బీఆర్ఎస్ విఫలం**

**రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

గంభీరావుపేట. ప్రభాతవార్త: ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాల అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.

# పది నెలలో రూ. 1800 కోట్ల మద్యం తాగించేశారు




కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: మద్యం మత్తు ప్రజలకు ఎక్కించాలి. టార్గెట్ పెట్టుకొని లక్ష్యయాలు పూర్తి చెయ్యాలి. భారీగా ముడుపులు తీసుకోవాలి అన్నిటికంటే ముఖ్యంగా ఏసీ రూమ్ లో ఉండి ప్రభుత్వ ఉద్యోగాలు చెయ్యాలి. కరీంనగర్ జిల్లా మద్యనిషేధ,అబ్కారీ శాఖ అధికారులు ప్రత్యేక పాలన కొనసాగిస్తున్నాట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయిన వాటినేమి పట్టించుకోకుండా.. ఎక్సైజ్ రూటే సపరేటు అంటూ నిబంధనలకు తిలోదకాలు వదిలి.. మద్యం అమ్మకాలు చేసి మద్యం ప్రియులకు తాగించాడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పరిస్థితులు జిల్లాలో నెలకొన్నాయి.

2 లో..

## జనవరి నాటికి మరో 950 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

16లో...



**లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి**

**ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**

పెద్దపెలి ప్రభాతవార్త: పెద్దపెల్లి జిల్లాలో మరో 950 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ జనవరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం



2 లో..

**జిల్లాలో రూ.3 లక్షల 16 వేల ఎకరాలలో వరి పంట సాగు**

**జిల్లాలో మొత్తం 430 ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**377 వరిధాన్యం కేంద్రాలు ప్రారంభం**

**ఇప్పటికే రూ. 1 లక్ష 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**జిల్లాలో 14,534 మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు**

**ఇప్పటికీ రైతు ఖాతాలో రూ. 135 కోట్లు జమ**

**ప్రతిరోజు ధాన్యం కేంద్రాలు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: ఎండనకా, వాననకా అరుగాలం శ్రమిస్తున్న రైతులకు ధాన్యం పంట కోత చేపట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ధాన్యంలో తాలు తొలగించిన అనంతరం ధాన్యాన్ని తూకం వేసి లారీలలో రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. కొనుగోలును పరిశీలిస్తున్న అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత ప్రతిరోజు ధాన్యం కేంద్రాల్లో కొనుగోలు తూకం వేసిన ధాన్యాన్ని తరలింపు, ధాన్యం కేంద్రాలకు వచ్చిన రైతులకు ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా తదితర విషయాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అడిగి తెలుసుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం





**మొదటి పేజి తరువాయి...**

కొనుగోలును పరిశీలిస్తున్న అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత ప్రతిరోజు ధాన్యం కేంద్రాల్లో కొనుగోలు తూకం వేసిన ధాన్యాన్ని తరలింపు,ధాన్యం కేంద్రాలకు వచ్చిన రైతులకు ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా తదితర విషయాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అడిగి తెలుసుకుంటున్నారు. గత సంవత్సరం వరి పంట దోమపోటు చీడపీడల రోగాలు రావడంతో ధాన్యం దిగుబడి తక్కువగా వచ్చింది.ఈ సంవత్సరం వర్షాకాలంలో వరి పంటకు దోమపోటు చీడపీడల ఎలాంటి రోగాలు రాకపోవడంతో వరిపంట దిగుబడి ఈ సంవత్సరం ఎక్కువగానే వచ్చింది.కాగా జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగుచేశారు.జిల్లాలో సాగునీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల 16 వేల ఎకరాలపైన వరిపంట సాగు చేశారు.కాగా ఈ వర్షాకాలం 4 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల పైననే వరి ధాన్యం దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నుండి వాటర్ రావడం,వ్యవసాయ బావులలో నీరు ఎక్కువగా ఉండడం వరిపంట రైతులు ఎక్కువ సాగు చేయడంతో పాటు ధాన్యం దిగుబడి ఈ సంవత్సరం ఎక్కువగా వచ్చింది.జగిత్యాల జిల్లాలో వరిధాన్యం కేంద్రాలు ఐకెపి,సహకార సంఘాలు కలుపుకొని మొత్తం 430 వరకు అలాట్ చేశారు.కాగా రైతులు గత 20 రోజుల నుండి ధాన్యం కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తుండగా మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యం తూకం వేసి లారీలలో తరలిస్తున్నారు.కాగా ఇప్పటివరకు సుమారు 14,534 మంది రైతుల వద్ద,1 లక్ష 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు.కాగా ఆ ధాన్యం విలువ 140 కోట్ల వరకు ఉంటుంది.కాగా ఇప్పటి వరకు రైతు ఖాతాలలో 135 కోట్ల డబ్బులు పడ్డాయి.కాగా ప్రతి రోజు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,ధాన్యం కేంద్రాలు పరిశీలిస్తూ ఆయా కేంద్రాలలో ఎంత ధాన్యం వచ్చింది ఇప్పటి వరకు ఎంత తూకం వేశారు ఎన్ని లారీలలో తరలించారు.రైతు ఖాతాలో ఎంత డబ్బులు పడ్డాయి,క్షేత్రస్థాయిలో అన్ని విషయాలు తెలుసుకుంటూ ధాన్యం కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.డిసిఎస్వో జితేంధర్‌రెడ్డి ప్రతిరోజు ఐకెపి,సహకార సంఘాల ధాన్యం కొనుగోలు దారులతో మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆన్లోడ్ చేసి వెంటనే ఆ లారీలను త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆదేశిస్తూ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా తూకం వేసిన ధాన్యాన్ని కేంద్రాల వద్ద ఉంచవద్దని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలుపాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు తెలుపుతూ ఏమైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తున్నారు.అంతే కాకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి రెండు షిఫ్టుగా ఐదుగురు వ్యక్తులను నియమించారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,తహశీల్దార్ కార్యాలయం నుండి ఇద్దరు అధికారులు ఏర్పాటు చేసి ప్రతిరోజు ధాన్యం కేంద్రాలు పరిశీలిస్తూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని మ్యాచుర్ వచ్చిన వెంటనే హమాలీలతో తూకం వేయించి లారీలలో తరలించడం రైస్ మిల్లులకు పోయిన వెంటనే అన్లోడ్ చేయించడం వెంటనే ఆ లారీలను ధాన్యం కేంద్రాలకు తరలించడం కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా చూడడంతో పాటు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రత్యేక అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.దీంతో జిల్లాలో ధాన్యం కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి లారీల తరలించడంతో పాటు వెంటనే దూపం వేసిన దాన్యాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో మూడు నుంచి 5 రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి.ధాన్యం కొనుగోలులో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత ప్రత్యేక దృష్టిపెట్టి దాన్యం కేంద్రాలకు వచ్చిన ధాన్యం తూకం వేసి రైస్‌మిల్లులోకి తరలించిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయించడం రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయించడం రైతు ఖాతాల్లో డబ్బు జమ అయ్యే వరకు ప్రత్యేక దృష్టి పెట్టడంలో జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగుతున్నాయి.



**ఇప్పటికీ రైతుల ఖాతాల్లో 135 కోట్ల డబ్బులు జమ**

**బిఎస్ లత,జిల్లా అదనపు కలెక్టర్,జగిత్యాల జిల్లా.**

జగిత్యాల జిల్లాలో 430 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇప్పటికీ 1 లక్ష 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని అందులో ధాన్యం విలువ 140 కోట్లు ఉంటుందని ఇప్పటికీ రైతు ఖాతాల్లో 135 కోట్ల డబ్బులు జమ అయ్యిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలు పరిశీలించి కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త లు తీసుకుంటున్నామన్నారు.



## పది నెలలో రూ. 1800 కోట్ల మద్యం తాగించేశారు

**టార్గెట్ పెట్టుకొని మరి మద్యం అమ్మకాలు:**

మద్యం అమ్మకాలు ముఖ్యం ప్రజలకు ఏమైనా పర్వాలేదు అన్నట్లుగా మద్యం మత్తు జిల్లాలో కొనసాగుతోంది...అందుకోసం బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా జరిపిస్తున్నారు..అక్కడి నుంచి ముడుపులు ఎక్సైజ్ శాఖ అధికారులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం...అదేవిధంగా పర్మిట్ రూమ్ లలో నిబంధనలు పాటించకుండా తినుబండారాల అమ్మకాలతో పాటు,అక్రమ సిట్టింగ్ లకు తెరలేపారు...ఇక బార్ల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజులో 24 గంటలు మద్యం తాగేవారి కోసం బార్ల తెరుచుకొని ఉంటున్నాయి. వైన్స్,పర్మిట్ రూమ్ లు, బార్ల లో నిబంధనలు పాటించకుండా ఇష్టరీతిగా యజమానులు వ్యవహరిస్తున్న అటువైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదంటే ఎంత మొత్తంలో ప్రతి నెల మామూళ్ళు వచ్చి చేరుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

**1800 కోట్ల మద్యం అమ్మకాలు:**

కేవలం పదినెలలో ( జనవరి నుంచి అక్టోబర్ 2024) వరకు కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లికి సంబధించిన 192 వైన్స్ షాప్ లు,57 బార్లతో కలిపి మొత్తం 1819 కోట్ల 38 లక్షల పైచిలుకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి..ఇక ఒక్క కరీంనగర్ జిల్లా విషయానికి వస్తె 94 వైన్స్ షాప్ లు,31 బార్ల తో కలిపి ప్రతి నెల సుమారు 55 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి... ఒక మద్యం దుకాణం విషయానికి వస్తె సగటున నెలనెల 64 లక్షల మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇంతలా ప్రజలకు మద్యం మత్తును ఎక్కించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**నియంత్రణకు నీళ్లు వదిలి:**

మద్యం అమ్మకాలే టార్గెట్ గా చేసుకుని నిబంధనలకు నీళ్లు వదిలి ఎక్సైజ్ శాఖ అధికారులు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నారనే విమర్శలు జిల్లాలో వినిపిస్తున్నాయి.. ఎవరు ఏమనుకున్నా,ఏమైపోయిన పర్వాలేదు కానీ ప్రతి నెల టార్గెట్ ప్రకారం మద్యం అమ్మించాలి,ముడుపులు భారీగా తీసుకోవాలి...ఇదే నినాదం ఎత్తుకొని కరీంనగర్ ఎక్సైజ్ శాఖ అధికారులు పనిచేస్తున్నట్లు స్పష్టం అవుతోంది...జిల్లాలో మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిపితే లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు మామూళ్ళు కూడా భారీగానే వస్తాయనే ఉద్దేశ్యంతోనే అబ్కారీ శాఖ అధికారులు మధ్యనిషేధ,నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు అనే విమర్శలు ఎదుర్కొంటోంది...ఎక్సైజ్ శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు ముడుపులు వెళుతున్నట్లు సమాచారం.. అందుకే ఎవరు ఏమి చేసినా చెల్లుతుందనే నమ్మకంతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.... ఈ విషయంపై ఉన్నతాధికారులు కనీస విచారణ జరిపించకపోవడంతో అక్కడ అవినీతి,అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు....ఇప్పటికైనా ఉన్నతాధికారులు మద్యం అక్రమాలపై,అధికారుల ముడుపుల బాగోతం పై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి మరి.

## ప్రణాళికబద్ధంగా నియోజకవర్గాల అభివృద్ధికి కృషి

గురువారం రాత్రి రాష్ట్ర పీసీసీ అధికారి ప్రతినిధి కటకం మృత్యుంజయం స్వగృహంలో ఇచ్చిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తుందని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. పది లక్షల ఆరోగ్యశ్రీ. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం కల్పించడం ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ హోదా నిర్వహించడంలో రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పన కల్పించే దిశగా ప్రభుత్వము కృషి చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులపై దాడులు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నెలకు 5 వేల ఉద్యోగాల భర్తీ చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము చిత్తశుద్ధితో ప్రతి ఒక్కటి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న తీరును మండిపడ్డారు. సమావేశంలో పలు నాయకులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈనెల 23, 24తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025క్యాంపెయిన్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్య క్రమం-2025 క్యాంపెయిన్‌ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే 18సంవత్సరాలు నిండినవారు 01జనవరి, 2025నాటికి 18సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫారం-6 కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఫారం 7 జాబితాలో అభ్యంతరాలు తెలుపడానికి, పారం 8 ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి(ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త ఎపిక్ దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి) అని తెలిపారు. ఈనెల 23, 24తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బూత్‌స్థాయి అధికారులు ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు వెబ్‌సైట్ ద్వారా మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.



# కంచె లేని విద్యుత్ నియంత్రికులు...పొంచి ఉన్న ప్రమాదం

### ప్రాణాలు కోల్పోతున్న మూగ జీవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేకపోవడం వల్ల ప్రమాదకరంగా మారాయి.అవి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట, శంకర్‌రావుపేట, నందిపల్లె, వెంగళాపూర్,గుంజపడుగు గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి.ఆయా గ్రామాల ప్రజల ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదని వారి నిర్లక్ష్యానికి మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని వాపోతున్నారు. శంకర్‌రావుపేట గ్రామంలోని ఊరి మధ్యలో గృహాల మధ్యన విద్యుత్ నియంత్రణ ఉంది.దానికి విద్యుత్ అధికారులు కంచ ఏర్పాటు చేయకపోవడంతో ఆరు నెలల క్రితం గేద ప్రమాదవశాత్తు నియంత్రికకు తగిలి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది.అలాగే గుంజపడుగు గ్రామంలో గత నెలలో విద్యుత్ నియంత్రికకు తగిలి గేదె మృతి చెందింది.నియంత్రికలకు కంచెలు లేకపోవడం వల్ల మూగ జీవాలు బలైపోతున్నాయని రైతులు వాపోతున్నారు.



### వేలాడుతున్న విద్యుత్ తీగలు

పలు ప్రాంతాల్లోని పొలాలలో విద్యుత్ తీగలు చేతికందే అంతా ఎత్తులో ఉండటం వేలాడుతూ,గాలి వీచినప్పుడల్లా తీగలు ఒకటికి ఒకటి తగలి విద్యుత్ నియంత్రికలో మంటలు రేగుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని వారు భయబ్రాంతులకు గురవుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి సమస్య వచ్చినా సరే విద్యుత్ తీగలు తెగిపోతున్నాయి.దీంతో గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ నియంత్రికలు చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## చంపుతానని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



చంపుతానని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు, తాసిల్దార్, ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్టు మండలంలోని పెద్దబొంకూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి శ్రీనివాస్, కలవేణి రవీందర్ అన్నారు. మండలంలోని పెద్దబొంకూర్ గ్రామ శివారులోని హుస్సేన్ మియా వాగు నుండి ట్రాక్టర్లతో తరలిస్తూ ఇసుకను అమ్ముకుంటున్నారని తెలిసి వాగులోకి వెల్లగా తోటపల్లి సంపత్ ట్రాక్టర్లు ఇసుకను నింపుతుండగా ఇసుకను తీయకుండని ఎల్లమ్మ గుడి, పెద్దమ్మ గుడి కి వెళ్ళుటకు ఇబ్బంది అవుతుందని, గతంలో మిట్టపల్లి రాజేశం ఇసుక తీసిన గుంతలో పడి మృతి చెందాడని చెప్తున్నప్పటికీ ,దురుసుగా ప్రవర్తించి మాట్లాడడంతో ఫోటోలు తీసి తాసిల్దార్ కు సమాచారం అందించామన్నారు. తోటపల్లి సంపత్ ,తోటపల్లి ఆంజనేయులు ఇద్దరు మాకు బెదిరింపు కాల్ చేసి చంపుతామని బెదిరించి ఇష్టం వచ్చినట్లు తిట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సమగ్ర సర్వే సమర్థవంతగా పూర్తి చేయాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:

సమగ్ర సర్వే సమర్ధవంతంగా పూరి చేయాలని డిపివో వీరబుచ్చయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సమగ్ర సర్వే కార్యక్రమం పరిశీలించారు. ఎవరైనా తప్పి పోయి ఉంటే ప్రతి గ్రామంలో దండోరా వేసి సర్వే పూర్తి చేయా లాని అన్నారు. ప్రతి కుటుంబం సర్వేలో చేర్చాలని విదేశాలకు, వేరే .ప్రాంతాలకు వెల్లిన వారి జాబితా నమోదు చేయాలని ఎన్యూమరేటరకకు సూచించారు. ..ఇంటి పన్నుల వసూల్లు వేగవంతం చేసి టార్గెట్ పూర్తి చేయాలిసిన బాధ్యత పంచాయితీ కార్యదర్శులదన్నారు. సాటేషన్, తాగునీటి సరఫరా, పారిశుద్యం, ప్లాస్టిక్ రహిత గ్రామాలు చేయడం, పిర్యాదు వచ్చిన 24 గంటల్లో లీకేజి అరికట్టాలిసిన బాధ్యత పంచాయితీ కార్యదర్శులపై ఉందన్నారు. ప్రత్యేకాధికారుల నేతృత్వంలో ప్రతి రెండు నెలకోసారి గ్రామ సభలు నిర్వహించి ఆదాయ వ్యయాల పరిశీలించి సమస్యలు పరిష్కరించాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు ప్రతి రోజు సానిటేషన్ రిపోర్టు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో రామ్మోహనా చారి, ఎంపివో గోవర్దన్, పంచాయితీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



## మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలు

-రాష్ట ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం అన్నారు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పూసాలలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం,ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో గుర్రాల మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసి వేడుకల్లో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజుల బిడ్డలు ఏళ్ల తరబడి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల భవిష్యత్తు కోసం ప్రత్యేక జీవోను తీసుకువచ్చి బీసీ డీ నుండి ఏ లో చేర్చే ప్రక్రియలో భాగంగా ఆడినెస్ జారీ చేసిన కొందరు కావాలని కుట్రపూరితంగా అక్రమ కేసులు వేసి ముదిరాజుజాతిని అని చూపిస్తున్నారని అన్నారు.కామారెడ్డి జిల్లాలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన డిక్లరేషన్లు అమలు చేయాలని, ముదిరాజ్ జాతిలో జన్మించిన ఎందరోవిద్యార్థులుతమకు అవకాశాలు రాకనిరాశ నిస్పృహలకు లోనయ్యారని ప్రస్తుత ప్రభుత్వంప్రకటించిన విధంగా ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు గూడెల్లి తిరుపతి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గర్రగంటి కుమార్ బాబు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని వినోద్, పండుగ నాగరాజు, భూమేష్నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డీకొన్ని వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం అజాగ్రత్త అతివేగానికి ఓ నిండు ప్రాణం బలైంది. ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మానకొండూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి చెందిన రైతు కర్క మల్లారెడ్డి( 68) గురువారం ఉదయం మానకొండూర్ మండలం శంషాబాద్ స్టేజ్ వద్ద నుండి గట్టు దుద్దెనపల్లి పెట్రోల్ బంకువైపు వెళుతుండగా వరంగల్ వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మల్లారెడ్డి ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టింది.కింద పడ్డ మల్లారెడ్డి తలపై నుండి బస్సు టైరు ఎక్కడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనాన్ని కొద్ది దూరం ఈడ్చుకెళ్ళి బస్సు ఆగిపోయింది. మృతుడికి ఆరుగురు కూతుళ్లు, భార్య ఉంది. ప్రమాదానికి కారణం ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తే కారణమని మృతుడి భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదంలో గాయపడ్డ మహిళ

మంథని - ప్రభాతవార్త

మంథని బస్టాండ్‌లో బస్సు ఎక్కే క్రమంలో కాలుజారి కింద పడటంతో గోదావరిఖని 8వ కాలనికి చెందిన జంబోజు ప్రమీల (45)కు తీ వ్ర గాయాలు అయ్యాయి. గురువారం మంథని బస్టాండ్‌లో గోదావరిఖనికి వెళ్లే బస్సు ఎక్కే క్రమంలో కిందపడటంతో ఆమెకు గాయాలైయ్యాయి. వెంటనే 108 అంబులెన్సు సిబ్బంది ప్రథమ చికిత్స చేసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యువతి ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త



మండలంలోనిఎదులపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి స్వప్న పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడింది వివరాలు ఇలా ఉన్నాయి కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దారంగుల రాజయ్యఅను వ్యక్తితో అక్రమ సంబంధానికి పాల్పడగా ఇట్టి విషయం ఇంట్లో తెలిసినాక దారంగులా రాజయ్య ను ఇకపై శివరాత్రి స్వప్న కలవ వద్దు అని కుటుంబ సభ్యులు హెచ్చరించారు అప్పటి నుండి రాజయ్య, స్వప్న కి ఫోన్ చేసి మాట్లాడటం వల్ల ఇబ్బందులకు గురైన స్వప్న 18. న తన ఇంట్లో పురుగుల మందు త్రాగగా కుటుంబీకులు ఆసుపత్రిలో చేర్పించినారు, చికిత్స పొం దుతూ 21న గురువారం మృతి చెందింది మృతురాలు తల్లి అయినా జెట్ పట్ పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## నిమ్మపల్లిలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

కోనరావుపేట ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గురువారం మానుపాటి చంద్రయ్య(55) ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు .కుటుంబ సభ్యుల, గ్రామస్తుల వివరాల ప్రకారం మృతుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నడని ఇంతకు ముందు కూడా చనిపోవడానికి ప్రయత్నం చేశాడని వారు తెలిపారు. అనారోగ్య పరిస్థితి వల్లే భాధ తట్టుకోలేక ఉరి వేసుకొని మృతి చెంది ఉంటడని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.పోలీసులకు సమాచారం ఇవ్వండంతో ఘటన స్థలానికి చేరుకొని మృతి గల కారణాలు అడిగి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.పంచినమా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా అస్పత్రికి తరలించారు.మృతుడికి భార్య లక్ష్మి, కొడుకులు రాజు, శేఖర్, కూతురు రాజమణి లు ఉన్నారు

## పంట చేనులో గంజాయి మొక్కలు

సారంగాపూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలము రేచపల్లి గ్రామ శివారులో నిషేధిత గంజాయి మొక్కలు సాగు చేయడం కలకలం రేపింది,గుట్టు చప్పుడు కాకుండా పంట చెను వద్ద సాగు చేస్తున్న గంజాయి మొక్కల్ని గురువారం మధ్యాహ్నం పోలీసు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు , మండల ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం గ్రామానికి చెందిన పోతుగంటి తిరుపతి పంట చేను వద్ద నిషేధిత గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్టు సమాచారం అందడంతో వెళ్లి పరిశీలించి తనిఖీ చేయగా 9 పచ్చని గంజాయి చెట్లు, 17.39 కేజీలు దీని విలువ 90,000 300 గ్రాములు ఎండు గంజాయి దీని విలువ 7500 దొరికినట్లు వెల్లడించారు, అట్టి గంజాయి సీజ్ చేసి తిరుపతి నీ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ మాయినొద్దీన్, కానిస్టేబుల్ లు రవి,నరేష్ పోలీసు అధికారులు ఉన్నారు



# అక్రమంగా రోడ్డు ఆక్రమించుకొని నిర్మిస్తున్న పనులను నిలివేయాలని వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని నేషనల్ -63జాతీయ రహదారిని ఆనుకొని కేవలం 45అడగుల మీదనే సర్వే నెంబర్ 1363లో అక్రమంగా రోడ్డును ఆక్రమించుకొని నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయాలని తొలగించాలని కోరుతూ కౌన్సిలర్ పెండెం గణేష్ మునిస్పల్ కమీషనర్ బట్టు తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే -63జాతీయ రహదారిని ఆనుకొని కేవలం 45అడుగుల మీదనే సర్వే నెంబర్ 1362/1363లో అక్రమంగా రోడ్డును ఆక్రమించి నూతన నిర్మాణం చేయుచున్నారని, వాస్తవానికి నేషనల్ హైవే మీద 100ఫీట్లు వదిలి నిర్మాణం చేయాలని, కానీ కొందరు రియల్టర్ స్వాల్జారితం కోసం మున్సిపల్ నిబంధనలు తుంగల తొక్కి ఇట్టి అక్రమ నిర్మాణం చేబడుతున్నారన్నారు. నేషనల్ హైవే నుండి ఆదర్శనగర్‌కు వెళ్లేందుకు 80ఫీట్లు రోడ్డు ఉండాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం చేయడం జరిగిందని, దానిపై కేవలం 45ఫీట్ల మీద వెంచర్ మీద ఎలాంటి లే-అవుట్ లేకుండా నిర్మిస్తున్నారని, మున్సిపల్ ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారన్నారు. దీనికి వల్ల భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు పడే అవకాశం కలదన్నారు. మోకాపై తగు విచారణ జరిపి ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి మున్సిపల్ నిబంధనల ప్రకారం తొలగించాలని కోరామన్నారు.

# భగవాన్ శ్రీసత్యసాయి అభయ్ హస్తం నిత్యావసర వస్తువులు వితరణ

బీర్‌పూర్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన సల్ల గంగన్న ఇల్లు అగ్నికి దగ్ధం కాగా ఆర్థికంగా చాలా నష్టపోయి నిలువ నీడ లేకుండా ఉన్నారనే విషయాన్ని తుంగూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు ఆడేపు నర్సయయ ద్వారా తెలుసుకొని భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం వారు రూ.18 వేలు విలువ గల నిత్యవసర వస్తువులు,ఆహార ధాన్యాలు,బట్టలు ఆర్థికసాయంగా అందించారు. కుటుంబానికి అండగా నిలిచిన సత్యసాయి అభయహస్తం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.సత్యసాయి అభయహస్త సభ్యులు మాట్లాడుతూ పేద ఆడపిల్లల పెళ్లిలకు, నిరుపేదలకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ మేము ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా భగవాన్ శ్రీసత్యసాయి అభయహస్తం ట్రస్ట్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి



పాత పద్మారమేష్,మాజీ సర్పంచ్ గర్శకుర్తి శిల్పా రమేష్,సహకార సంఘ అధ్యక్షులు నవీన్‌రావు, బిజెపి నాయకులు,ఒగుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఎంఈఓగా లక్ష్మీనారాయణ

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండల విద్యాధికారిగా ఆకుల లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల సూచనలతో ముందుకు సాగుతామన్నారు. బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణను టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం ఈనెల 23 నుండి డిసెంబర్ 9 వరకు

**- వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం ఈనెల 23 నుండి డిసెంబర్ 9 వరకు జరుగునని వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం మధ్యాహ్నం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో, వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటర్ నమోదు కార్యక్రమం మళ్ళీ ఈనెల 23 నుండి డిసెంబర్ నెల 9 వరకు ఉండునని ఆర్‌డివో తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంకు రాజకీయ పార్టీ ప్రతినిధులు నిత్యానంద రావు కాంగ్రెస్, పొలస నరేందర్ బిఆర్ఎస్, పిన్నింటి హన్మాండ్లు బిజెపి, రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీం లు పాల్గొన్నారు.

# బాధితులకు చల్మెడ పరామర్శ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, అంజద్ పాషా తదితరులు ఉన్నారు.

# శంకరపట్నంలో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం ప్రభాతవార్త నవంబర్, 21:**

మండలంలోని తాడికల్ కేశవపట్నం గ్రామాల్లో తో పాటు వివిధ గ్రామాల్లోమా ర్క గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడారు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు కాన్స్టెన్సీ ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ మండల అధ్యక్షుడు నీలవేణి బిక్షపతి ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జిగుల్ల రాజు, మండల యూత్ అధ్యక్షుడు తాడిగల్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య సంజీవ్ మొండయ్య సంపత్ రవి పోలు భరత్, పిట్టల సమ్మయ్య, ఎడ్ల తిరుపతి, పోలవేణి భాగయ్య, పప్పు రాజు, ఎడ్ల సాదయ్య, ఎడ్ల శివ పాల్గొన్నారు.




# సబ్ జూనియర్ అథ్లెటిక్‌లో రెండవ స్థానం

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త




మెట్‌పల్లి పట్టణంలో ఈ నెల 20న జగిత్యాల డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణంలోని నవజ్యోతి పాఠశాలకు చెందిన ఆర్.మహతి సబ్ జూనియర్ కేటాగిరిలో జావలిన్ త్రోలో రెండవ స్థానంలో నిలిచించి. ఈ పోటోల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీని పాఠశాల ప్రిన్సిపాల్ సుజాతసుకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కట్లకుంట, పోరుమల్ల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసి డేటా ఎంట్రీ పెండింగ్ లేకుండా వెంటనే చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. కేంద్రాల్లో రైతులకు గౌరవంతో పాటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం, దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బీర్నంది నరసింహచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టి, కార్తీక మాస విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం శ్రీలలితా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో పుష్పాలతో ముగ్గులు వేసి దీపాలు వెలుగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, సేవా ట్రస్ట అధ్యక్షురాలు అడ్డగట్ల లక్ష్మి, సభ్యులు రాజశేఖర్, మనోహర్, రాములు, రమేష్, మహేష్, శ్రీనివాస్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ గల్ఫ్ గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఎమ్మెల్యేకు చేపలు అందించిన గంగపుత్ర సంఘం సభ్యులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గంగాపుత్రులకు,సొసైటీలకు పూర్తి స్థాయిలో చెరువులపై అధికారం ఇవ్వడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గంలో మత్స్య కార్మికులు చనిపోతే కాలయాపన లేకుండా 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు అందించారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల మరణించిన 8 మందికి కలెక్టరేట్‌లో ప్రొసిడింగ్ కాపీలు సిద్ధం చేస్తున్నారు.ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.బఫర్ జోన్ ,చెరువులు,కుంటలలో ఎలాంటి అక్రమ నిర్మాణం చేయరాదు. గంగపుత్రులకు మోపెడ్‌లు సేఫ్టీ కిట్‌లు త్వరలోనే అందజేసే ఆలోచన ప్రభుత్వం దృష్టి సారించి దని అన్నారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు తిరుపతి,కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్,ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ ఆరుముళ్ళ పవన్,నాచుపల్లి రెడ్డి,మాజీ ఎంపిటిసి తురగ రాజీ రెడ్డి,ఎఫ్‌సిఎస్ సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,శ్రీనివాస్,సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించిన శాతవాహనవిశ్వవిద్యాలయ ఉపకులపతి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జాతీయ సాహస శిబిరం 2024 పదిరోజుల శిక్షణ కార్యక్రమాన్ని హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో విజయవంతంగా ముగించుకొని వచ్చిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వారితో పాటుగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాంటిజెంట్‌లీడర్ డా.పడాల తిరుపతిని వైస్ ఛాన్సలర్ అభినందిస్తూ,జాతీయ సాహస శిబిర శిక్షణ కార్యక్రమాల్లో శాతవాహన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యొక్క శిక్షణ,ప్రతిభా పాటవాలను తెలుసుకొని ప్రశంసించారు.వీరితో పాటు రిజిస్ట్రార్ ప్రొ.వరప్రసాద్,ఎన్ఎస్ఎస్ సెల్ కో ఆర్డినేటర్ ప్రొ.ఈ మనోహర్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కాంటినెంట్ లీడర్ డా.పడాల తిరుపతిని అభినం దిస్తూ చక్కటి సమన్వయంతో సాంస్కృతిక కార్యక్రమాలలో తెలంగాణ సాంస్కృతిక వారస త్వాన్ని ప్రతిబింబించి జాతీయస్థాయిలో శాతవాహన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభను చాటినందుకు సగర్వంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎ "ఎస్ ప్రోగ్రాంఆఫీసర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం పాఠశాలకు టివి ప్రొజెక్టర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంతర్గాం ప్రైమరీ స్కూల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తన సొంత ఖర్చుతో విద్యార్థులకు ఆన్‌లైన్ బోధన నిమిత్తం టివి ప్రొజెక్టర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన ఊరు కన్న తల్లి లాంటిది అని గ్రామానికి సేవ చేసే భగవంతునికి సేవా చేసినట్లేనని తెలిపారు.గ్రామంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అంతర్గాం గ్రామానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో నాయకులు రవీందర్‌రెడ్డి బోనగిరి నారా యణ,రాజిరెడ్డి,భూపెల్లి శ్రీనివాస్,నోముల శేఖర్‌రె డ్డి,ఎంపిడివో రమాదేవి,ఎంఇవో గాయత్రి,



ప్రిన్సిపల్ మహిపాల్‌రెడ్డి,సిడిపివో మమత, విద్యార్థులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి ఆహారమే ప్రధానం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



ఆరోగ్యానికి శారీరక ధృడ త్వానికి మనం తీసుకునే ఆహారమే ప్రధానమని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి కె.వెంకటేశ్వర్లు అన్నారు. జగిత్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహిం చిన ఫుడ్ ఫెస్టివల్‌కి వెంకటేశ్వర్లు హాజరై తాము ఇంట్లో తయారు చేసిన హిందూ,ముస్లిం, క్రిస్టియన్ సాంప్రదాయ పద్ధతు ల్లోని శాకాహార, మాంసాహార వంట కాలతో పాటు తీపి పదార్థాలను బాలికలు తోటి విద్యార్థినులు, అధ్యాపకులకు రుచి చూపించారు.విజేతలకు నోడల్ అధికారి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సుద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి,అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా,సుమేరా,సునీత,శ్రీలత,శిల్ప,మాధవి,స్వరూప,జగన్,రాజ య్య,సాజిద్,మజీద్,శంకర్,గంగాభవాని,శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## బాలపల్లిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ బాలపల్లి గ్రామంలో బేతి తిరుపతిరెడ్డికి చెందిన టివిఎస్ కంపెనీ ఎలక్ట్రానిక్ స్కూటర్ చార్జింగ్ అవుతున్న సమయంలో బ్యాటరీ పేలి అగ్ని ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించడం జరిగింది.అనంతరం ఉన్నత అధికారులతో మాట్లాడి ఇన్సూరెన్స్‌తో పాటు అధికారులను పంచనామా చేసి జరిగిన ఆస్తి నష్టాన్ని తెలపాలని సూచించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ జనార్ధన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,రేవంత్,సంతోష్,రాజు సతీష్,తదితర నాయకులు ఉన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పథకం సాధించిన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో జరిగిన జగిత్యాల జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మోక్షిత 100 మీటర్ల పరుగు పందెంలో 16.01 సెకండ్లలో పూర్తిచేసి మూడవ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి మెడల్ అందుకున్నట్లు పాఠశాల పిడి రాధిక తెలిపారు.జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిపిన ఈ పోటీల్లో 12 సంవత్సరాల బాలుర విభాగంలో పాల్గొని ఈ ఈవెంట్ సాధించినట్లు పేర్కొన్నారు.మొత్తం పదిమంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాఠశాల నుండి పాల్గొని ప్రశంస పత్రాలు పొందినట్లు వారు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.రామానుజన్ ఉపాధ్యాయ సంఘ నాయ కుడు బోనగిరి దేవయ్య,జయశ్రీ, రజాక్,రజిత,శ్రీలత, శ్రీని వాసరెడ్డి, కమలాకర్‌రెడ్డి,కరుణాకర్,కుమార్,జుబేర్,సత్యనారాయణఅభినందించారు.

## ప్రశ్నిస్తే దాడులు చేస్తారా....?

**-నిందితులను శిక్షించాలి : ఎమ్మార్పిఎస్ డిమాండ్**

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దళిత నాయకుడు దుబ్బాక రమేష్‌పై నిన్న ఉదయం వాకింగ్ చేస్తున్న సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హత్యాయత్నం చేయడం చాలా బాధాకరం.వివిధ అక్రమాల పనులకు అడ్డు వస్తున్నాడు.దళితుడు మమ్మల్ని ప్రశ్నిస్తాడా అనే నెపంతో కాపుకాసి హత్యయత్నం చేసి చనిపోయాడు అని అక్కడి నుంచి వెళ్లిపోయారు.తీవ్ర గాయాలతో రమేష్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.హత్యాయత్నం చేసిన వారు ఎంతటి పెద్దవారైనా కఠినంగా శిక్షించాలని రమేష్‌కు న్యాయం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.జిల్లాలోని పలు గ్రామాల్లో దళితులపై అనేక దాడులు జరుగుతున్నాయని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు నిర్లక్ష్యం చేస్తే రోడ్డుపైకి ఎక్కి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం,ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్‌మాదిగ,దళిత సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇంటి కుటుంబ సభ్యుల పరామర్శ

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలోని సల్ల గంగన్న ఇల్లు రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా ఆర్థికంగా నష్టపోయి కట్టుబట్టలతో ఉండటానికి నివాసం లేక బాధపడుతున్న వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పరామర్శించి,నిత్యావసర వస్తువులు అందజేశారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి బీర్‌పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య,మాజీ జెడ్పిటిసి పాతపద్మరమేష్,మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పారమేష్,బిజెపి నాయకులు ఒగుల అజయ్,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెనుగుమట్లలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలంలో వెనుగుమట్ల గ్రామంలో ఘనంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ప్రతిష్ఠ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు.మహాలక్ష్మి,నల్ల పోచమ్మ సార్గమ్మ,మార్గమ్మ, పోతరాజుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమైంది.20వ తేది గురువారం పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విగ్రహాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి దేవతా మూర్తులను హోమం నిర్వహించిన అనంతరం గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనిపూజలు చేశారు.22,23వ తేది అమ్మవారి కొలుపులు 24వ తేది ఆదివారం పోచమ్మ బోనాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,వివిధ కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్‌యూ వీసీని సన్మానించిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ( ఎస్ యూ) వైస్ ఛాన్సలర్ (వీ సీ) ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ ను మొదటి సారిగా కలిసిన నేపథ్యంలో గురువారం రోజున యూనివర్సిటీ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు శాలు వాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఒక పూల మొక్కను కూడ వీ సీ కి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరికెల అశోక్,మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, డాక్టర్ ముత్యం రెడ్డిలతో పాటు గోదావరిఖని, హుజురాబాద్, జమ్మికుంట, పెద్దపల్లి, హుస్నాబాద్ తదితర కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి శ్రీ రంగ ప్రసాద్, వీ సీ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ తదితరులు ప్రసంగించారు. శాతవాహన యూనివర్సిటీని అగ్రస్థానంలో నిలపాలని వక్తలు ఆకాంక్షించారు.

# హెచ్ పిసీఎల్ ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోండి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త

మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20242025 విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులందరూ హిందు స్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ( హెచ్ పి సి ఎల్) మంజూరు చేస్తున్న ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య గురువారం విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ( సీ సీ ఈ) శ్రీ ఏ దేవసేనతో పాటు సీ సీ ఈ ఆర్ జే డిలు ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్, ప్రొఫెసర్ యాదగిరిల సూచనల మేరకు మెట్ పల్లి ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ మరియు బీకాం కోర్సులలో ప్రథమ, ద్వితీయ,తృతీయ సంవత్సరం చదువుతున్న అర్హత గల విద్యార్థినీ,విద్యార్థులు హెచ్పీసీఎల్ స్కాలర్షిప్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.గత సంవత్సరం ఇంటర్మీడియెట్ తో పాటు డిగ్రీ ప్రథమ,ద్వితీయ సంవత్సరం కోర్సులలో వార్షిక ఫలితాల్లో "ఒకేసారి" ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులు మాత్రమే ఈ నెల 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఉత్తీర్ణత శాతం "మార్కుల ఆధారంగా" ఉపకార వేతనాలు మంజూరవుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పంపిన విలేకరులకు పంపిన ప్రకటనలో విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లత

సారంగాపూర్, ప్రభాతవార్త:

జిల్లాలోని సారంగాపూర్ మండలము లో నీ మండల కేంద్రం , రేచపల్లి, పోతారం, లక్ష్మీదేవి పల్లి,రంగపేట్,ఆయా తదితర గ్రామాల్లో గురువారం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేసి ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడలని అధికారులను ఆదేశించినారు.ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు. , తప్పులు లేకుండా చూడాలని రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా మంచినీరు అందుబాటులో ఉండేలా చూడలని ఆదేశములు జారి చేసినారు. త్వరితగతిన ట్యాబ్ ఎంట్రీ చేయాలని అన్నారు ఆమె తో పాటు తహసీల్దార్



జమీర్, నాయబ్ తహసీల్దార్ లాస్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పంటలకు గిట్టబాటు ధరలు కల్పించాలి

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ సంయుక్త మండలాల కార్యదర్శి ఫైండ్ల యాకయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్యలు డిమాండ్ చేసారు. ఈమేరకు డిటిడి ఎ ర్రయ్యకు గురువారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరు పూర్తి స్థాయిలో లేదని, రైతులకు యేడాదికి రూ.12వేలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ కూలీలలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ కందాల రంగన్న, జానకిరాములు, జంపాల రాంప్రసాద్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్లతోనే బీసీలకు న్యాయం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 21 ప్రభాతవార్త :

స్థానికసంస్థలలో బీసీల రిజర్వేషన్లను 23శాతం నుంచి 42శాతానికి పెంచడానికి ఉన్న మార్గాలను నివేదిక రూపంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు అందచేశారు. హన్మకొండ ఐడీఓసీలో జరిగిన డెడికేటెడ్ బీసీ కమిషన్ బహిరంగ విచారణలో పాల్గొన్న డా.శేషు మాట్లాడుతూ తమిళనాడులో బీసీల వర్గీకరణ ద్వారా బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన విధంగా అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎంబీసీల, సంచారజాతుల రాజకీయ వెనుకబాటు తనం ఆధారంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేసన్లు సాధించడానికి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. స్థానికసంస్థలలో బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లను వర్గీకరించకపోవడం వలన దశాబ్దాలుగా బీసీలలోని మెజార్టీ కులాలకు రాజకీయ అవకాశాలు దక్కడం లేదనే విషయాన్ని కమిసనన దృష్టికి తీసుకవెళ్లారని, 42శాతం రిజర్వేషన్లు సాధించడానికి ప్రభుత్వం న్యాయం నిపుణులతో బిల్లును తయారుచేసి కేంద్రానికి పంపాలని అభిప్రాయపడ్డారు.

## రేకులతండాలో సమగ్ర వైద్య శిబిరం

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని ధనసరి శివారు రేకులతండాలో గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తండావాసులకు రక్తపోటు, మధుమేహం, హెచ్ఐవి, ఆర్‌పిఆర్, హెపటైటిస్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి వారి ఇంటివద్దనే వైద్య పరీక్షలు నిర్వహించడం వల్ల వారి ఆరోగ్య స్థితిగతులు తెలుస్తాయన్నారు. మానసిక ఆరోగ్యపరమైన కౌన్సిలింగ్, సుఖ లైంగిక సమస్యల పరిష్కారం కొరకు సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకుల శాఖలకు భద్రతా సూచన నోటీసులు అందజే

ప్రభాతవార్త సుబేదారి:



గురువారం రోజు ఉదయం సుబేదారి పరిధిలో గల బ్యాంకుల శాఖలకు భద్రతాపరమైన సూచనలు తెలియజేస్తూ నోటీసులు అందించారు ఈ మధ్య కాలంలో రాయపర్తి మండలంలో ఎస్ బి ఐ బ్యాంకులో దోపిడీదారులు బంగారాన్ని అపహరించిన విషయం తెలిసినదే ఈ కారణంగా సుబేదారి పరిధిలోగల బ్యాంకులకు జాగ్రత్తలు పాటించాలని సమాచారాన్ని తెలియజేసిన సిఐ సత్యనారాయణ రెడ్డి తోపాటు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది అన్ని బ్యాంకుల శాఖలను కలిసి వారికి బ్యాంకర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతను నోటీసుల రూపంలో అందజేశారు

# మెట్‌పల్లి వార్త

## హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని వేంపేట గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి గ్రామస్తులతో కలిసి గురువారం భూమిపూజ నిర్వహించారు.గత రెండు సంవత్సరాల క్రితం భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయినా, స్థలం లేకపోవడంతో నిర్మాణం చెపట్టకపోగా.. ఇట్టి విషయం తెలుసుకొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్ లు స్థల సేకరణ విషయమై చొరవ తీసుకోని స్థల యజమాని గు0లాపూర్ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ను ఒప్పించి వారి స్వంత భూమి మూడు గుంటలు గ్రామానికి విరాళంగా ఇప్పించారు.అడుగగానే స్థల విరాళం ఇచ్చిన వెంకటేష్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ,పల్లి శేఖర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంపు వేలం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపును రెవెన్యూ అధికారులు గతంలో దాడులు నిర్వహించి సీజ్ చేసినారు. కాగా ఆ డంపును గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఇట్టి ఇసుక డంపును అదే గ్రామానికి చెందిన లక్ష్మీ నర్సయ్య 51 వేలం పాట పాడి ఇసుక డంపు దక్కించుకున్నట్లు తహసిల్దార్ తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఆర్ఐ రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని కేసముద్రం మం డల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో స్టేషన్ కేసముద్రం హైస్కూల్‌లో గురు వారం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను విడుదల చేసిన ఎమ్మీఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంచుకొని భావి భారత శాస్త్రవెత్తలుగా ఎదగాలని కోరారు. అందుకొరకు ఇలాంటి ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనాలని కోరారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా పెనుగొండ, కల్వాల, కేసముద్రం ఎహెచ్ఎస్, వివేకవర్ధిని పాఠశాలలకు చెందిన 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికైనట్లు జెవివి మండలశాఖ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం పోరాటం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

**- సిపిఎం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముషం రమేష్ మాట్లాడుతూ ఈనెల 19 20 తేదీలలో నిర్వహించిన మహాసభ జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 14 మంది తో సిపిఎం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి నిన్న వేములవాడ సభలోపవర్లూమ్ కార్మికుల వరస ఆత్మహత్యల నివారణ కోసం. యుద్ధ ప్రాతిపదిక ఉపాధి చర్యలు తీసుకోకుండా పాత ప్రకటనలు చేయడం కార్మిక వర్గానికి నిరాశకు లోనవడం జరిగిందన్నారు. 24ప్రజాసమస్యలపై తీర్మానలు చేయడం జరిగిందన్నారు. వర్కర్ టు పథకాన్ని అమలు చేయాలని 2023 సబ్సిడీ అందించాలని ,వెంటనే ఉపాధి కల్పన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తింపజేయాలని ముప్పు గ్రామాల ప్రజల కు ఉపాధి కల్పించాలని ,జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం , మెరుగైన విద్య అందించాలన్నారు. వేతనాలు మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ మున్సిపల్ కార్మికులకు వేతన కనీస వేతన అమలు




చేయాలని హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. మాజీ సర్పంచ ల బకాయిలు విడుదల చేయాలని,గ్యారెంటీలు అమలు చేయాలని అన్నారు. సిపిఎం దశలవారీగా పోరాటాలు చేయాలని మహాసభ నిర్ణయించింది ఈ సమావేశంలో ఎల్లారెడ్డి. కోడం రమణ .జవ్వాజి విమల. మల్లారం అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## దేశాయి పల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం

తంగళ్ళపల్లి,నవంబర్ 21, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 80 పశువులకు వైద్య చికిత్సలు చేశారు.గర్భకోశ వ్యాధి చికిత్స,చూడి పరీక్షలు,దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.అనంతరం దూడల ప్రదర్శన కార్యక్రమం,లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించే ఆడ దూడల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అంజి రెడ్డి,గోపాల్ మిత్ర సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రలు,సంతోష్, సాగర్,సతీష్,పశు వైద్య సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో వరి ధాన్యం కొనుగోలుపై ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ హర్షం

తంగళ్ళపల్లి,నవంబర్ 21,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు మాట్లాడుతూ అతి తక్కువ టైంలో ధాన్యం కొనుగోలు కావడం సంతోషకరమన్నారు. కొనుగోలును త్వరితగతిన పూర్తి చేసిన సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,సి ఓ నరేష్,కంకణాల దేవరాజు,రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు..

## ఆరు గ్యారెంటీలపై కళాయాత్ర

తంగళ్ళపల్లి,నవంబర్ 21, ప్రభాతవార్త:



ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన కళాయాత్రను నిర్వహిస్తుంది. కాగా గురువారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రచార రథంతో కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై కళాకారులు ప్రచారం నిర్వహించారు. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, డైరెక్టర్ పొన్నాల పర్షరాములు, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. ఆసాని సత్యనారాయణ రెడ్డి,సుద్దాల కర్ణాకర్, ఎడ్మల ప్రతాప రెడ్డి, రెడ్డి పర్షరాములు, ఎండి హమీద్, బండి పర్షరాములు, గ్రామస్తులు, కళాకారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తంగళ్ళపల్లి,నవంబర్ 21,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఓ వ్యక్తి కుటుంబ కలహాలతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎండి అన్వర్ అనే వ్యక్తి గత కొద్ది రోజుల నుండి సిద్దిపేటలో భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు.కుటుంబ సమస్యలతో అన్వర్ ఇంట్లో నుండి గత నాలుగు రోజుల క్రితం బయటకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలోనే స్వగ్రామమైన గ్రామ శివారులోని రాముని బండ వద్ద అన్వర్ గురువారం రాత్రి చెట్టుకు ఉరివేసుకొని ఉండడాన్ని అటుగా వెళ్లిన వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.మృతునికి భార్య అఫ్రీన్,కూతుర్లు సన, ఆయుషు,కొడుకు షేక్ ఇమామ్ లు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మామ పర్వతనేని మాధవరావు దశదినకర్మ కు గురువారం రాత్రి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాసు హాజరయ్యారు. లింగన్నపేట గ్రామంలోని రంగ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని మాధవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంతకు ముందు లింగన్నపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. వారి పేరిట ఆలయ అర్చకులు రాములు పంతులు హారతి అర్చన చేశారు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మాధవరావు ఇంటికి వెళ్లి కుమారుడు శ్రీధర్ రావును ఆయన కోడలు గీతారావు, కూతురు పావని



రావును కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ పరామ ర్శించారు. కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, నాయకులు మేడ భాస్కర్, నర్సింలు , పరశురాములు గౌడ్ , ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి , నాయకులు బండారి బాల్ రెడ్డి, ధ్యాప దేవయ్య గూడా సిద్ది రెడ్డి, ఆనంద్ రెడ్డి వివిధ మండలాల నుండి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొని మాధవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## టాలెంట్ టెస్టులో తిరుగులేని కేరళ గ్లోబల్ హై స్కూల్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గురువారం రోజు చెక్మికి సైన్స్ సంబరాలు మండల లెవల్లో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో భాగంగా కేరళ గ్లోబల్ హై స్కూల్ మొదటి స్థానాము దక్కించుకోగా రెండో స్థానాన్ని కేజీబీవీ. మూడో స్థానాన్ని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ రుద్రంగి. నాల్గో స్థానంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నిలిచాయి.ఈనెల 28వ తారీకు నాడు జరిగే జిల్లా స్థాయి సైన్స్ సంబరాలకు మన మండలం నుండి మన కేరళ స్కూల్ విద్యార్థులు అయిన వడ్డేటి రిశ్వంత్, పోతురాజు సాయి మని, పడాల మణిదీప్, సెలెక్ట్ అయినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాబు నంబియార్ మాట్లాడుతూ పిల్లలకి ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ద్వారా పిల్లల్లోని టాలెంట్ బయటపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లతిక మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యెల్లె బాలకృష్ణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన యెల్లె బాలకృష్ణ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ గురువారం నియామక పత్రాన్ని అందచేశారు. బాలకృష్ణ ప్రస్తుతం గంభీరావుపేట మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలి సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసి, సహాయ, సహకారాలు అందచేసిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నారాయణ కు రూ. 60 వేలు .తాటికొండ శ్రీలత తిరుపతి కి రూ. 20 వేలు ,బానోత్ లత గంగారాం నాయక్ కు రూ.60 వేలు గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెల్లి రామచంద్రం చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజం భూమరాజు, ఎర్ర కిషన్ గౌడ్,సంతోష్ ,షానూర్, రామా గౌడ్, రాజయ్య, సత్తయ్య, తిరుపతిచారి, నాగభూషణం, నాంపల్లి, పూజారి రాజయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి

## ఎన్ ఫోర్స్‌మెంట్‌డెరెక్టర్ కమలాసన్ రెడ్డి

*కరీంనగర్, ప్రభాత వార్త:*

ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అన్నారు..ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ అధికారులతో కమలాసన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు ..గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరిండెట్ల పరిధిలో జరుగుతున్న పని తీరుపై సమీక్షించారు. ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వాట తోపాటు పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్‌ను డిస్పోజల్ అధికారి అనుమతితో కాల్చివేయాలని సూచించారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండ చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్లలో చారీ షీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జిషీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడే విధాంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయ పడుతారని తెలిపారు. మద్యం ఎంఆర్‌పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబా ట్టాలన్నారు.సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డెవిడ్ రవికాంత్, అసిస్టేంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్లు పి.శ్రీని వాసరావు, ఏ.సత్యనారాయణ, ఎస్.పంచాక్షరీ, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.




## పారమిత విద్యార్థుల జయకేతనం

*కరీంనగర్ టౌన్ , ప్రభాత వార్త:*

గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన పోటీలలో కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.సాన్విత వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి, ఎమ్. సాయి అన్ష చిత్రలేఖనం పోటీలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ గురువారం తెలిపారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా ఈ నెల 14 నుంచి 20 వరకు కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంధాలయం వారి అధ్యర్యంలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను పారమిత పాఠశాల చైర్మన్ డా: ఇ. ప్రసాద్ రావ్ అభినందించారు. అదేవిధంగాపోటీలో గెలుపొందిన విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి.రమణ, ప్రధానో పాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు , ఉపాధ్యాయులు అభినందించారు.



## కో విడ్ తరవాత ఫార్మసీ రంగానికి మంచి గుర్తింపు

*తిమ్మాపూర్, 21,నవంబర్*

మండల పరిధిలో ని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఫార్మసీ 2024 2025 విద్యా సంవత్సరం భీ. ఫార్మాసీ,ఫార్మా. డీ విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ ఇండక్షన్ కార్యక్రమాన్ని వాగేశ్వరి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కో విడ్ తరవాత భారత దేశంలో ఫార్మసీ రంగానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు.విద్యార్థులు కళాశాల లో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని ఫార్మాసీ రంగంలో మంచి జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ తరం యువత సెల్ ఫోన్లకు భానిసగా మారి తమ విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని,అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూడాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్స్ యం శ్రీనివాస్ రెడ్డి,ఆర్ రామకృష్ణ మాట్లాడుతూ ఫార్మసీ యొక్క ప్రాధాన్యత,ఉపాధి అవకాశాలు ఉన్నత విద్య గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సీ. హెచ్ ప్రకాష్ రెడ్డి,జె. రాజ్ కుమార్,నవీన్,శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు





## శంకరపట్నంలో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకలు

*శంకరపట్నం ప్రభాతవార్త నవంబర్, 21*

మండలంలోని తాడికల్ కేశవపట్నం గ్రామాల్లో తో పాటు వివిధ గ్రామాల్లోమా ర్క గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడారు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు కాన్స్టెన్సీ ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ మండల అధ్యక్షుడు నీలవేణి బిక్షపతి ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జిగుల్ల రాజు, మండల యూత్ అధ్యక్షుడు తాడిగల్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య సంజీవ్ మొండయ్య సంపత్ రవి పోలు భరత్, పిట్టల సమ్మయ్య, ఎడ్ల తిరుపతి, పోలవేణి భాగయ్య, పప్పు రాజు, ఎడ్ల సాదయ్య, ఎడ్ల శివ పాల్గొన్నారు.



## నేటి నుండి సిసిఐ పత్తి కొనుగోళ్ల ప్రారంభం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలంలోని కొత్తపేట శాతవాహన జన్నింగ్ మిల్‌లో నేటి నుండి (శుక్రవారం) పత్తి కొనుగోళ్లను సిసిఐ ఆధ్వర్యంలో ప్రారంభిస్తారని,ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక,జిల్లా వైస్ ప్రెసిడెంట్ జితేంధర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని మార్కెట్ కమిటీ కార్యదర్శి హరికృష్ణ తెలిపారు.

## సమగ్ర సర్వే వివరాలు అన్‌లైన్‌లో నమోదు ప్రారంభం

*పెగడపల్లి- ప్రభాతవార్త :*

సమగ్ర సర్వే వివరాలు అన్‌లైన్‌లో నమోదు ప్రారంభించినట్లు ఎంపిడివో



శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 25 మంది కంప్యూటర్ అపరేటర్లు 250 కుటుంబాల వివరాలు గురువారం అన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఎంపిడివో తెలిపారు.

## యాంటీబయాటిక్స్ వల్ల కలిగే అనర్థాలను వైద్య సిబ్బంది వివరిస్తారు..

### జిల్లా వైద్య అధికారి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటి డిఎం ఆండ్ హెచ్‌వో డాక్టర్ చందులు ఉన్నారు.



ఆసుపత్రిలోని చిన్న పిల్లల పర్యవేక్షణ కేంద్రాన్ని, లేబర్ గదులను, గర్భిణీస్త్రీలకు అందించే సేవలను జిల్లా వైద్యాధికారి వెంకట రమణ వైద్యులను, సిబ్బందిని అడిగి వివరాలు సేకరించారు. హుజురాబాద్ డివిజన్‌లోని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వివరాలను జిల్లా అధికారి అడిగి తెలుసుకున్నారు. వైద్యపరమైన సూచనలను సిబ్బందికి తెలిపారు. ఈ సందర్బంగా వెంకట రమణ మాట్లాడుతూ మితిమీరిన యాంటిబయాటిక్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలను వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం తీసుకురావాలని, ప్రతి చిన్న, చితక బుగ్మతలకు ఎక్కువగా గోలిలు వాడడం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ వెంకటరమణ సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాదికారులను డిఎం ఆండ్ హెచ్‌వో ఆధేశించారు.

## డిఎం ఆండ్ హెచ్‌వోకు ఘన సన్మానం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా డిఎం ఆండ్ హెచ్‌వో హోదాలో తొలిసారిగా, హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన వెంకటరమణను ఆసుపత్రి సూపరిండెంట్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్‌రావు, జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ పంజాల ప్రతాప్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ లో ఏఆర్ కానిస్టేబుల్స్ శిక్షణ పూర్తి

## ముఖ్య అతిథిగా హాజరైన కమలాసన్ రెడ్డి (డైరెక్టర్ జనరల్,డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్)

*కరీంనగర్,ప్రభాత వార్త:*

కరీంనగర్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ని పూర్తి చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి.బి. కమలాసన్ రెడ్డి (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ) హాజరయ్యారు.అదేవిధంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు... ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.సీటీసీ ప్రిన్సిపల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుల్స్ చేత పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్ మరియు శిక్షణ గురించి వివరించారు.శిక్షణ పొందిన వారిలో ఇంటర్ 52 , గ్రాడ్యుయేట్134 , పోస్ట్ గ్రాడ్యుయేట్ 22, ఎం బి ఏ05 , బి టెక్ 32 , ఎం టెక్ 02 , ఫార్మసీ 01 చదువుకున్నవారు ఉన్నారని తెలిపారు.వారికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామన్నారు.. అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు , భద్రత , పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అర్బ్న్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణ సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, అన్ని విధాలుగా సహాయపడ్డారనీ చెప్పి, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేసారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్ ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ఎంతో కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారందిరిని అభినందించారు. శిక్షణలో చాలా వరకు ఉన్నత చదువులు అభ్యసించినవారే ఉండడం సంతోషం కలిగించిందన్నారు. పోలీస్ శాఖలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని , వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు. నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు. ఫిజికల్ ఫిట్ నెస్ ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీటీసీ లో 2019 2020 లో మీయావాకి పద్దతిలో ఏర్పాటు చేసిన చిట్టడవిని సంరక్షిస్తున్నందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.







# తెలంగాణ ఉద్యమానికి పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా

## దీక్షాదివాస్ సభ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్


*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

కవులు,కళాకారులు, ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులు, నాయకులతో కరీంనగర్ నగరంలో నవంబర్ 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం చేస్తామని కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అందులో భాగంగా గురువారం నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు జి. వి రామకృష్ణ రావు, నగర అద్యక్షుడు చల్ల హరిశంకర్, పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లలతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కరీంనగర్ లోనే దీక్షాదివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబోయే ఏర్పట్లలో భాగంగా రెండు చోట్లా దీక్షాదివాస్ సభ కోసం స్థల పరిశీలన చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కరీంనగర్ నుండి నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆ రోజున దీక్షాదివాస్ ను కరీంనగర్ లోనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది..ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం చేసినా, ఆనాటి రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఉద్యమాన్ని వాడుకున్న పరిస్థితులు కల్లారా చూశామని గుర్తు చేశారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలని కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే గొప్ప నినాదం తో ఆనాడు కరీంనగర్ జిల్లా నుండే నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష కోసం సిద్దిపేట బయలు దేరారని గుర్తు చేశారు. దీక్షకు బయదేరిన కేసిఆర్ అలుగునూరు ప్రాంతాల్లో అరెస్టు అవడం ఉద్యమం ఉవ్వెత్తున సాగడంతో తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా అని గుర్తు చేశారు. నగరంలోని తీగలగుట్ట పల్లి నుండే కేసిఆర్ దీక్షను చేపట్టేందుకు బయలుదేరారు కాబట్టే దీక్షాదివాస్ గా చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 29 న పెద్ద ఎత్తున దీక్షాదివాస్ కార్యక్రమం చేపట్టబోయేందుకు నగరంలో రెండు చోట్లా సభ కోసం స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలంను గుర్తించి అధిష్టానం కు పంపిస్తామని తెలిపారు. కరీంనగర్ లోనే కేసిఆర్ దిక్షకు వెల్లారు కాబట్టి దీక్షాదివాస్ కార్యక్రమం అక్కడే చేయాలని అధిష్టానం నిర్ణయం తీస్కు ందన్నారు. దీక్షాదివాస్ కార్యక్రమం ను కవులు, కళాకారులు, ఉద్యమ కారు లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు

, మహిళలు, తదితరులతో గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. స్థలం పై పార్టీకి నివేదిక అందించి దీక్షాదివాస్ ఏర్పాట్లు ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కర్ర సూరి, పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## వివేకానంద విద్యానికేతన్ లో బుక్ ఫెయిర్ మహోత్సవం

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

కరీంనగర్ భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారిచే బుక్ ఫెయిర్ ప్రదర్శన గురువారం ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ వచ్చారు..వారికి పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు,



విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రదర్శనను ప్రారంభించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు నిజమైన మిత్రులని, ప్రతి ఒక్కరు పుస్తక పఠనాభిలాషను పెంచుకోవాలన్నారు..ఉన్నత జ్ఞానవం తులుగా ఎదగడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.. బాల్యం నుండి ఇప్పటివరకు వారి జీవితానుభవాలను , పఠనాసక్తిని గురించి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు.అనంతరం వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ జీవితంలో మనిషిని ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరే మనీషిలా పుస్తకాలు మారుస్తాయన్నారు.. జీవితంలో ఒక వ్యక్తి ఉన్నతంగా ఎదిగేందుకు మంచి సాంగత్యం ,మంచి సాహిత్యం దోహదపడతాయని తెలిపారు..ప్రపంచ స్థాయికి చేరిన ఎందరో మహనీయులు పుస్తక ప్రియులేననీ తెలిపారు..చిన్నారులందరూ పుస్తక పఠనాభిలాషను రోజువారి కార్యక్రమంలో భాగం చేసుకోవాలన్నారు.. చిన్నారులకు పాఠశాలలో చక్కని వసతులతో కూడిన లైబ్రరీలో వందల పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి ,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్,ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## అచీవర్స్ విద్యార్థుల డీర్ పార్క్ సందర్శన

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులు డీర్ పార్కును గురువారం సందర్శించారు.. అందులో భాగంగా విద్యార్థులు జంతువులు, పక్షులపై అవగాహన పెంపొం దించుకోవడానికి ప్రత్యక్షంగా ఈ సందర్శన ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు జీవ వైవిద్యం గురించి తెలియజేయడానికి ఈ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పిఆర్సిని ప్రకటించాలి

.జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్రంలో నిత్యం చుక్కలను అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఒక వ్యక్తి నెలరోజుల ఆహారపు దినసుల ధరలను శాస్త్రీయంగా అంచనాలు వేసి, పెరిగిపోయిన సగటు జీవిత ఖర్చులకు అనుగుణంగా తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీని ప్రకటించి, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలను ఆదుకోవాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు పొలంపెల్లి ఆదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంట చంద్రశేఖర్‌లు గురువారం హుజురాబాద్‌లో జరిగిన మండల శాఖ సమావేశంలో డిమాండ్ చేసారు. మండల అధ్యక్షులు పొద్దుటూరి కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన జిల్లా అధ్యక్షులు ఆదర్శన్‌రెడ్డి, గంప చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ తెలంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయుల సాధన కోసం, అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతి ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గత దశాబ్ద కాలంగా ఇంక అనేక సమస్యలు అపరిశ్కృతంగా ఉన్నాయని, వాటన్నింటిని ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని వారు విజ్ఞప్తి చేసారు. 317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన దాని మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులందరికి తగిన న్యాయం చేయాలని ఆదర్శన్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే ప్రకటించాలని దానితో పాటు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 40 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీని ప్రకటించి, వెంటనే అమలు పర్చాలని ఆదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ కల్పించి, అర్హులైన ఉపాధ్యాయులందరికి మండల విద్యాధికారులుగా, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అఫీసర్లుగా, డైట్ లెక్చరర్‌గా, జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలని వారు సమావేశంలో డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి దానంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాక్షులు తాళ్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి ఓరుగంటి తిరుపతి, అసోసియేట్ అధ్యక్షులు పత్తం శ్రీనివాస్‌లతో పాటు మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

తెలంగాణ టీచర్ ్స యూనియన్ హుజురాబాద్ మండల శాఖ కార్యవర్గాన్ని గురువారం సమావేశంలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. మండల శాఖ అధ్యక్షునిగా పొద్దుటూరి కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దానంపెల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా యం సుధాకర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కే రమాదేవి, ఉపాధ్యాక్షులుగా ఎస్ విజయలత, వి స్వర్ణలతదేవి, కె రజని, బి రాజయ్య, కె రాజేందర్, ఎ రాజయ్య, జి రాధిక, గోదాదేవి, బి ఉమాదేవి, జి ప్రదీప్‌రెడ్డి, టి సంపత్, కె సంపత్‌కుమార్‌లు నూతన కార్యవర్గంలో ఉఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆదర్శన్‌రెడ్డి, గంప చం ద్రశేఖర్‌లు ప్రకటించారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయండి..

### టిటిడి చైర్మన్‌కు వినతి పత్రం అందించిన గంగుల, కౌశిక్‌లు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన పవిత్రమైన శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణాన్ని, తిరుమల తిరుపతి దేవాస్థానం ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర పండితుల సూచనల మేరకు దేవాలయ నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు గురువారం తిరుమల తిరుపతి దేవాస్థానం చైర్మన్ బి ఆర్ నాయడును కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం సమర్పించారు. ఆ వెంటనే స్పందించిన టిటిడి చైర్మన్ నాయుడు కరీంనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను చేపడుతామని, పండితుల



సూచనలతో నిర్మాణం జరుగుతుందని చైర్మన్ బి ఆర్ నాయుడు గంగుల కమలాకర్ బృందానికి హామీ ఇచ్చారు.

# హైమర్ త్రో లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జమ్మికుంట జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి

### -- విద్యార్థిని అభినందించిన మండల విధ్యాధికారి హేమలత

జమ్మికుంట, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి హైమర్ త్రో పోటీలలో జమ్మికుంట జడ్‌పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి రేణికుంట్ల మల్లిఖార్జున్ ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం




తెలిపారు. చదువు తో పాటు క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు. విధ్యాధికారి హేమలత మాట్లాడుతూ.... మన పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం మన పాఠశాలకు, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని విద్యార్థిని మల్లిఖార్జున్ ను అభినందించారు.

# పొగొట్టుకున్న బంగారు ఆభరణాలను రికవరీ చేసిన కమలాపూర్ పోలీసులు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో పాత చీరలలో పొగొట్టుకున్న బంగారాన్ని కమలాపూర్ పోలీసులు రికవరీ చేసి పోయిన బంగారు ఆభరణాలను తిరిగి ఇచ్చిన ఘటన చోటుచేసుకుంది. శనిగరం గ్రామానికి చెందిన చెరిపల్లి ఉష పాత చీరలకు ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామని ఓ వ్యాపారి తిరగడంతో చెరిపల్లి ఉష పాత చీరలను అమ్మేసింది. ఆమెకు తెలియకుండా 1.5 తులాల బంగారు ఆభరణం అనుకోకుండా పాత చీరలో ముడివేసి పెట్టింది. నష్టాన్ని గుర్తించిన ఉష కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించింది. వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్ర రావు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం పోలీసులు విజయవంతంగా కనుక్కోని బంగారు ఆభరణాన్ని ఉషకు తిరిగి ఇచ్చారు. కృతజ్ఞతలు తెలుపుతూ వేగంగా, సమర్ధవంతంగా సేవలందించినందుకు సిఐ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్ర రావులకు ఉష కృతజ్ఞతలు తెలిపారు.

# గూడూరులో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో ముదిరాజ్ సంఘం వారు ప్రపంచ మత్స్యకార దినోత్స వం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఆ తర్వాత ప్రపంచ మత్స్యకార దినోత్స వం యొక్క ప్రాముఖ్యత, సమాజానికి ముదిరాజ్ మహాసభ చేసిన కృషి పై వివరించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్స వం ప్రతి సంవత్స రం నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు రవి, కార్యదర్శి శరత్ కుమార్, ముదిరాజ్ సంఘం డైరెక్టర్లు, పెద్దలు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఈనెల 26న ఓటరు జాబితా అభ్యంతరాలపై సమావేశం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



త్వరలో జరగబోయే పంచాయ తీరాజ్ ఎన్నికల్లో ఓటర్ జాబితా లపై ఉన్న అభ్యం తరాలపై రాజకీయ నాయకులతో ఈనెల 26న మండల పరిషత్ కాం ్యాలయంలో సమావేశం నిం ్వహిస్తున్నట్లు ఎంపిడివో తూర్పాటి సునీత తెలిపారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీ అధ్యక్షులు పాల్గొని తమ అభ్యంతరాలను తెలియజేయాలని ఆమె కోరారు.

# జాతీయ గ్రప్లింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మి ప్రియ

వీణవంక, ప్రభాత వార్త:




హుజురాబాద్ లో నివసిస్తున్న వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన కాయిత సరిత రాజేందర్ ల కుమార్తె లక్ష్మిప్రియ బుధవారం ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని హరిద్వార్ లో జరిగిన నేషనల్ గ్రప్లింగ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఘన్ముకుల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు ఐడి కార్డ్స్, టై, బెల్ట్ వితరణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన న్యాయవాది అంబటి సురేందర్ రెడ్డి గురువారం అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుర్తింపు కార్డులు, టై, బెల్ట్ లు అందజేసి సౌజన్యతను చాటుకున్నారు. అనంతరం ఆయన అమూల్యమైన అనుభవాలను పంచుకోని విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏదో ఒక సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఏఏపిసి చైర్మన్ రాణి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# చెకుముకి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలుర హైస్కూల్‌లో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎమ్మార్సీ ద్వారా వెల్లడించారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు మండలంలోని ఆరు హైస్కూల్స్, ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నారని, ఎమ్యీఓ రవికుమార్ ఈ మండలస్థాయి టెస్టును ప్రారంభించారని తెలిపారు.

# పేద ప్రజల సేవే నా లక్ష్యం

**-హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షణ నా బాధ్యత**
**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇందిరా భవన్ లో ప్రపంచ**
**-మత్స్యకారుల దినోత్సవం.**
**-మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి..**
**-జీవన్ రెడ్డికి చేపలు ప్రధానం చేసిన మత్స్య కారులు..**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షించడం నా బాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మత్స్యకారులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకారుల వల, చేపలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ చేప పౌష్టిక ఆహారంగా ఆరోగ్యం చేకూర్చు తుందని పేర్కొన్నారు. చేప నాకు ఇష్టమైన ఆహారం అని, చేపల వృత్తిని ప్రోత్సహించేలా చెరువులు, కుంటల పై చేపలు పట్టే అధికారం ఆ గ్రామ మత్స్యకారుల అధికారం కల్పించినట్లు వెల్లడించారు. చెరువులో నీరు ఉన్నంత కాలం మత్స్యకారుల సహకార సంఘానికి మాత్రమే అధికారం ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు పునరుద్ధరించాలని ఆలోచన తో హైడ్ర తెరపైకి తీసుకువచ్చారన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించడంతోపాటు చెరువులు పునరుద్ధ రించడం, చెరువులను రెవెన్యూ అధికారులు సంరక్షించాలని సూచించారు. బఫర్ జోన్లో నిర్మించిన అక్రమ నిర్మాణమే అవుతుం దన్నారు. చెరువులు మురికి నీరు నిల్వ చేసేందుకు కాదు. రైతులకు సాగు నీరు అందించేందుకు, మత్స్య కారులకు చేపల వృత్తి ప్రోత్సహిం చేందుకు అని అన్నారు. మూసి నది పరీవాహక నివాసితులకు పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. మూసి నది పునరుజ్జీవం చేయడంలో చెక్ డ్యాం నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. కుల వృత్తులకు పరిరక్షించుకుంటూ, విద్యా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ తెలిపారు. కుల గణనలో జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అందించవచ్చన్నారు. ప్రాజెక్టులను జవహర్ లాల్



నెహ్రూ ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ భారతదేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు. చెరువులు, కుంటలు పై మత్స్యకారులకు ఇందిరా గాంధీ హక్కులు కల్పించిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా మత్స్యకారులతో అనుబంధం ఉందన్నారు. ధర్మ సముద్రం లో చేపలు పెంచేందుకు మత్స్య కారులకు హక్కులు కల్పించినట్లు జీవన్ రెడ్డి గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనప్పుడు జగిత్యాలలో చేపల మార్కెట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. చింతకుంట చెరువులో ఎకరం పన్నెండు గుంటల భూమి ఇచ్చిన అండగా నిలిచినట్లు చేప్పుకున్నారు. దళితులు ఉన్నచోట ప్రభుత్వ భూములు ఉన్న చోట హక్కులు కల్పించినట్లు తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువులు కుంటలు శుద్ధి చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక గంగపుత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి 2025 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేట్ టెక్నికల్ పరీక్ష లేదా దీనికి సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్ లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ లో డిసెంబర్ 3,2024 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారం లు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

## చెకుముకి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త




జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలుర హైస్కూల్‌లో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎమ్మార్సీ ద్వారా వెల్లడించారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు మండలంలోని ఆరు హైస్కూల్స్, ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నారని, ఎమ్మీఓ రవికుమార్ ఈ మండలస్థాయి టెస్టును ప్రారంభించారని తెలిపారు. టాలెంట్ టెస్టులో హైస్కూల్స్ విభాగంగా పొనుగోడు పాఠశాల ప్రథమ, తీగలవేణి పాఠశాల ద్వితీయ స్థానాల్లో నిలవగా రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో దామరవంచ గిరిజన గురుకులం ప్రథమ, మర్రిమిట్ట జ్యోతిబాపూలే బాలికల గురుకులం ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఈ పాఠశాలల విద్యార్థులు ఈనెల 28న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు హాజరు కానున్నట్లు తెలిపారు. కాగా మండలస్థాయి టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిఇఓ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో హైస్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ హెచ్‌ఎంలు, జెవివి ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు.

## గూడూరు హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓపిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం

గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఎస్‌ఎస్‌సి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన డిఇఓ ఈ వార్షిక పరీక్షలు విద్యార్థులందరు 10 జిపిఎ సాధించేలా కష్టపడి చదవాలని కోరారు. ఈమేరకు వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేసారు. ఎస్‌ఎస్‌సి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయే విధంగా ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి చాప్టర్ వారీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. తాను మరోమారు పాఠశాలను సందర్శించేనాటికి విద్యార్థులు మంచి పురోగతిని సాధించాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన పథకాన్ని కూడా డిఇఓ పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించిన డిఇఓ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసారు. ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు ఖచ్చితంగా భోజనం అందించాలని ఆదేశంచారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిఇఓ షీల్డులు బహుకరించారు. సందర్శన కార్యక్రమంలో డిఇఓ వెంట ఎమ్మీఓ రవికుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు శుభ్రం చేసిన కాంగ్రెస్ నాయకులు

గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త

పార్టీ కార్యకలాపాల్లో నిత్యం బిజీగా గడుపుతున్న కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలవైపు కూడా ధృష్టి సారించారు. గూడూరులోని జాతీయ రహదారిపై పేరుకుపోయి ఉన్న దుబ్బ కారణంగా వాహనదారులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉందంటూ ఏకంగా చీపుర్లు పట్టుకొని రోడ్డుపైకి వచ్చారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని జాతీయ రహదారిపై ఒక చోట దుబ్బ, ఇసుక పేరుకుపోయి ఉన్న కారణంగా వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని గుర్తించిన పలువురు కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో దుబ్బను తొలిగించే పనికి దిగారు. కొంత మేర పార్టీ శ్రేణులు, కొంతమేర కూలీలతో రోడ్డుపై ఉన్న దుబ్బను చీపుర్లతో శుభ్రం చేసి ఎత్తిపోసారు.




## ప్రజా పాలన విజయోత్సవాలు

జూలపల్లి, ప్రభాతవార్త:



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా జూలపల్లి మండలం జూలపల్లి, కుమ్మరికుంట, కాచాపూర్ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ఆరు గ్యారెంటీ లు, ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పైన ఆట పాటలతో అవగాహన కల్పించినారు. ఈ నెల 19 వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు విజయోత్సవ కళా యాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఇల్లందుల మల్లేశం గౌడ్, గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజయ్య, ఢిల్లీ వెంకటస్వామి, సాయిల శ్రీనివాస్, జక్కుల స్వప్న, కన్నూరి రేణుక, నారగోని సరిత, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పన్ను వసూళ్లు ... కొరడా జులిపిస్తున్న మున్సిపల్ అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను మొండి బకాయలు వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో , రామగుండం మండల తహశీల్దార్ అధికారులు రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించడానికి చర్యలు తీసుకోవడంతో ఒక్కటొక్కటిగా వసూలవుతున్నాయి. ఇంటి నెంబర్ 228 115కు సంబందించి రామగుండం నగర పాలక సంస్థకు బకాయపడిన ఆస్తి పన్ను రూ 24,81, 668 లు గురువారం వసూలయింది. మాతంగి కాలనీ లోని సదరు ఆస్తికి సంబందించిన పన్ను బకాయలను యాజమానుల తరపున హర్ష, వెంకటేశం, నూరుల్ హుస్సేన్ లు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్‌ఎసి) అరుణశ్రీకి స్వయంగా చెక్కు రూపంలో అందించారు. రామ గుండం నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ (రెవెన్యూ) ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు , కరుణాకర్ తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న మామకు నివాళులర్పించిన ఓదెల నాయకులు

ఓదెల ప్రభాతవార్త



ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మామ పర్వతనేని మాధవరావు ఇటీవల మరణించగా వారి తొమ్మిదో రోజు కావడంతో ఇట్టి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోట సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల రాజు, శ్రీ మల్లికార్జున స్వామి జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, నాయకులు అల్లం సతీష్ తో పాటు వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలలో సైనిక్ విద్యార్థులు

ప్రతిచొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొని ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ మేరకు మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పలువు విద్యార్థులు పాల్గొనగా వారు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఈ మేరకు సైనిక్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి విద్యార్థిరిశ్వంత్ , 9వ తరగతి విద్యార్థిహర్షిత్ , ఎనిమిదవ తరగతి విద్యార్థితేజేశ్వర్ లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు .వీరికి కరీంనగర్ నగరంలోని రత్నం గ్లోబల్ స్కూల్, లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 28 తేదీన జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తారు ఎంపికైన విద్యార్థులను మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి ( లైబ్రేరియన్ ) ను, హౌస్ పేరెంట్స్, క్లాస్ టీచర్స్, అధ్యాపకులనుఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే సి రావు, ప్రిన్సిపల్ జి శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ కే శ్రీనివాస్, అభినందించారు.



## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం ఒక కోటి 4 లక్షలు

మల్యాల/ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు, ఈ సందర్భంగా 75 రోజులకు గాను 12 హుండీల ద్వారా రూ ఒక కోటి 4, లక్షల36,365 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు, అంతేకాకుండా భక్తులు వివిధ కానుకల రూపేనా సమర్పించిన వాటిలో బంగారం 60 గ్రాములు, మి శ్రమ వెండి మూడు కిలోలు 78 విదేశీ కరెన్సీలు కూడా ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు, లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈ వో ఎం రామకృష్ణారావు ఎఇఓ అంజయ్య సూపరింటెంట్ సునీల్, చంద్రశేఖర్, హరి హరినాథ్,శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలుచొప్పదండి

ప్రభాతవార్త చొప్పదండి

పట్టణంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముదిరాజ్ జెండాను ఎగురవేశారు ముదిరాజ్ నాయకులకు రాజకీయ ఉపాధి రంగాలలో గుర్తింపు నివ్వాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి అర్హులైన వారికి భయం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు చీకట్ల లచ్చయ్య అధ్యక్షులు కుందేళ్ళ బాలకిషన్ ఉపాధ్యక్షులు పిడుగు తిరుపతి నాయకులు చిల్లఐలయ్య మంద నరసయ్య రమేష్ ఈర్లస్వామి మండల మల్లేశం గిడుగు రాజేశం తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ను ఘనంగా సత్కరించిన పద్మశాలి సంఘం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ దంపతులను అఖిల భారత పద్మశాలి సంఘం, హన్మకొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో హన్మకొండలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల్ నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం దంపతులను పూలతో, శాలువాతో సత్కరించారు. మార్కండేయ స్వామి చిత్రపటంకు బహుకరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన 35 ఏళ్ళ పోరాటాన్ని గుర్తించి తనకు చైర్మన్ పదవిని అప్పగించినందుకు ఝాన్సీ రాణి కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కరామే తన ముందున్న లక్ష్యమని హామీ ఇచ్చారు. తన అభ్యర్థిత్వానికి మద్దతిచ్చిన మంత్రులు, కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికలతో పాటు వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి వంటి వివిధ స్థానాలకు పోటీ చేసే పద్మశాలి సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల్ నరేందర్ కోరారు. కమ్యూనిటీ తన పోటీదారులకు పూర్తి మద్దతునిస్తుందని, వారి విజయానికి భరోసా ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ నూతన మార్కెట్ చైర్మన్ పదవికి ఎంపికైనందుకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆదివారం నిర్వహించే కార్తీక మాస వన భోజనాల కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకన్న, మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, నల్ల సత్యం, వెంగళ వేణుగోపాల్, యూత్ కమిటి అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, సత్యారి సంతోష్, గైని సత్యనారాయణ, కుసుమ శ్యాంసుందర్, తుమ్మ రమేష్, మార్గం ఎల్లయ్య, గోలి రవి, సాదుల రాజలింగం, ఆడెపు విశ్వనాథ్, చేరాల చంద్రమోహన్, కుల బాంధవులు పాల్గొన్నారు.



## ధ్రువపత్రాలు లేని వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం

### -26 ద్విచక్రవాహనాలు సీజ్

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాటిని సీజ్ చేయడంతో పాటుకేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. అపరేషన్ చెబుత్రలో భాగంగా మిర్యాలగూడడిఎస్పి కె.రాజశేఖర్‌రాజు అదేశాల మేరకు బుధవారం అర్ధరాత్రి తర్వాత మిర్యాలగూడ పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి కారణం లేకుండా అకారణంగా రోడ్లపై తిరుగుతున్న 32 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివాహనాలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ కోట కరుణాకర్, టూటౌన్ సిఐ పి.నాగార్జున,ఎస్ఐలు బి.సుధీర్‌కుమార్, బి.రాంబాబు, శ్రీనివాస్ నాయక్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## డీలర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

### అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### వ్యవసాయ శాఖ అధికారి డి మల్లేష్

భువనగిరి రూరల్ నవంబర్ 21ప్రభాతవార్త :



భువనగిరి పట్టణంలోని రైతు వేదికలో గురువారం ఎరువులు, విత్తనాల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమైందనీ డీలర్లు అందరూ నాణ్యమైన ప్రభుత్వ అధికారులచే ఆమోదించబడిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టి డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. దుకాణంలో విత్తనాలకు సంబంధించిన పత్రాలను,రిజిస్టర్లను అందుబాటులో ఉంచాలని,రైతులు తీసుకున్న విత్తనాలకు రసీదు ఇవ్వాలని సూచనలు చేశారు. రైతులు సంయమనం పాటించి నాణ్యమైన విత్తనాలు తీసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, ఏడీలు, ఏవోలు, డీలర్లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్యబీబీనగర్,

నవంబర్ 21 ప్రభాతవార్త:

యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో కొండమడుగులో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన చిన్నగల్ల బాబు (29) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి వెళ్ళిన బాబు రాత్రి వరకు ఇంటికి చేరుకోక పోవడంతో ఆందోలనకు గురైన కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. గురువారం సాయంత్రం గ్రామానికి చేరువలోని కేపాల్ రోడ్డుకు దగ్గరలో చెట్టుకు ఉరివేసుకొని బాబు మృతదేహాన్ని అటుగా వెళ్తున్న గొర్ల కాపరి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాబు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చున్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## బాలల హక్కులపై వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు

భువనగిరి రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా భువనగిరి లోని గ్రేస్ చిల్డ్రన్ హోమ్ లోని బాలురకు బాలల హక్కులపై వ్యాస రచన, చిత్రాలేఖనం పోటీలను నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత చిల్డ్రన్స్ హోమ్ని సందర్శించి పోటీలో పాల్గొని ఉత్తమ ప్రావీణ్యంతో రాసినవారికి, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందచేసారు.

# పాపాలను కడుక్కోడానికే సీఎం వేములవాడ పర్యటన

-కేసీఆర్ తిట్టడం తప్ప సభలో మాట్లాడింది ఏమీ లేదు
-దేవుని మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పవు
-ఒకప్పుడు సోనియా బలిదేవత ఇప్పుడు తల్లి ఎలా అయింది
-సీఎం రేవంత్ పై నిప్పులు జరిగిన బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మి నరసింహ రావు

వేములవాడ ప్రభాతవార్త:



చేసిన పాపాలను కడుక్కోవడానికి సీఎం దేవాలయాల పర్యటన చేస్తున్నాడని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి చలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేముల లోనే నివాసంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం పర్యటన అబద్దాల పర్యటనగా ఉందన్నారు. మధ్య మానేరు జలాశయాన్ని పూర్తి చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. గోదావరి నీళ్ల తెచ్చి రాజన్న కాళ్ళు కడిగింది కేసీఆర్ అని గుర్తు చేశారు. దేవుని మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పవని అన్నారు. కాళేశ్వరం మీద మాట్లాడే అర్హత ముఖ్యమంత్రి కి లేదన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరం నీళ్ల హైదరాబాద్ తరలించే ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ కట్టింది టిఆర్ఎస్ హయాంలోనేనన్నారు. గోదావరి నీళ్ల హైదరాబాద్ కు తీసుకెళ్తా అంటున్నవన్నీ కేసీఆర్ కట్టిన ప్రాజెక్ట్ లే కదా అన్నారు. 50 వేల ఉద్యోగాలు ఇచ్చానని పచ్చి అబద్ధాలు ఆడుతున్నావన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చింది నియామకం ఎప్పుడు చేపట్టారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చేసింది ఏమీ లేదని మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని ముద్దాడడం తప్ప మరొకటి లేదన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 32 కోట్లు వెచ్చించి స్థలాన్ని సేకరించామన్నారు. మధ్య పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం 39న్నల గుంటల భూమిని సేకరించామన్నారు. ఇవన్నీ ఆలయ అభివృద్ధిలో భాగం కాదా అని ప్రశ్నించారు. 70 కోట్లతో కట్ట నిర్మించామన్నారు చేతకాని అసమర్ధ పాలనలో ఏడాదిగా ఎలాంటి పనులు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం గిరి వికాసం పథకాన్ని వినియోగించుకోవాలి

కొనరావుపేట ప్రభాత వార్త:

గిరిజన పోడు రైతులు సీఎం గిరి పథకాన్ని వినియోగించుకోవాలని లంబడి ఐక్యవేదిక జిల్లా నాయకులు నరేష్ నాయక్ అన్నారు గురు వారం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ గిరిజన పోడు రైతులు అందరూ సిఎం గిరీ వికాసం పథకాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం (షెడ్యూల్ ట్రైబ్ స్పెషల్ డెవ లప్మెంట్ ఫండ్ కింద సుమారు 50 లక్షలు రాజన్న సిరిసిల్ల జిల్లా విడుదలకుసహకరించిన ప్రభుత్వ విప్ శ్రీ అది శ్రీనివాస్ కు మా గిరిజనుల తరుపున ప్రత్యేకధన్యవాదాలు. ఈ పథకం కింద (డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ)వారి ఆధ్వ ర్యంలో భూమి చనువు చేయడం, బోరు మరియు మోటార్ పంప్ సెట్ , అలాగే కరెంట్ అందించబడును కనుక ఈ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్య క్రమంలో గిరిజన నాయకులు దేసాయి



నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు..

# మన చుట్టూ ఉన్నదంతా సైన్సే

బోయినిపల్లి, ప్రభాత వార్త:



పాఠ్యపుస్తకాల్లో ఉండేది మాత్రమే సైన్స్ కాదని, మన చుట్టూ ఉన్నదంతా సైన్సే అని, సైన్స్ ను ఆచరించకుండా సజీవులే కాదు... జీవ ప్రపంచం కూడా క్షణం సేపు మనుగడ సాగించలేదని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకులు సి. రామ రాజు అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక బోయినిపల్లి మండల స్థాయిలో వెంకట్రావు పల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన విజేతల సభలో ఆయన మాట్లాడుతూ.... సైన్స్ పట్ల ఆసక్తిని అభిమానాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ కన్వీనర్ గుండు నర్సయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు రామరాజు డిక్షనరీలు బహుకరించారు. విజేతలకు మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ప్రశంస పత్రాలు అందజేశారు.

# కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

## - సిపిఐ పార్టీ కడారి రాములు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ కడారి రాములు కోనో కార్పస్ చెట్లు తొలగించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివస్ కు గురువారం విజ్ఞాపన పత్రం అందజేశారు. డబ్ల్యూహెచ్ఓ సైతం ప్రపంచ వ్యాప్తంగా నిషేదించినప్పటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా హరితహరంలో భాగంగా ఈ విశ వృక్షాలను పెట్టారని, వీటి వలన కేబుల్ వ్యవస్థ, నీటి ఊటలు, మనిషికి, జీవకోటికి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పడుతున్నాయని వెంటనే వేములవాడలో తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజ్జు, వేణు, కెవి అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శ

బీర్పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పలువురు ఆత్మీయుత కుటుంబాలను పరామర్శించిన జెడ్పి తొలి చైర్పర్సన్ దావ వసంత సురేష్. బీర్పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్రెడ్డి, బత్తుల రాజేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కాగా, నర్సింహులపల్లి గ్రామానికి చెందిన బొద్దుల నర్సయ్య చేయి ఫ్రాక్చర్ అవగా బీర్పూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల నిరోష అనారోగ్యంతో బాధపడు తుండగా వారిని పాము కాటు గురైన బీర్పూర్ గ్రామ వాసి రమేష్, పులి పుష్పలత అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసంలో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కొలువై గ్రామాలకు చెందిన సల్ల గంగన్న ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్గౌడ్, మాజీ జెడ్పిటిసి కొల్ముల రమణ, నాయకులు సుధాకర్, రవీంధర్, మల్లారెడ్డి, భూమేష్, కిషన్, లింగన్న, రామచంద్రం, సుదర్శన్, రాములు , జితేంధర్, రవి, గ్రామ మండల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అత్యధిక బహుమతులు గెలిచిన జ్యోతిహైస్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని జ్యోతిహైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన విద్యార్థులు జిల్లా గ్రంథాలయం వారు నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపారు. దీనిలో నిర్వహించిన మ్యూజికల్ చైర్లో 2 విద్యార్థులు, డ్రాయింగ్ 3, వ్యాసరచన 3, స్పీచ్ 5, పాటల పోటీల్లో 3, మెహందీ 2, రంగోలి 1, కన్సోలేషన్ 3 విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న పాఠశాలలో అత్యధిక బహుమతులను పొందిన పాఠశాలగా జ్యోతిహైస్కూల్ ఐఐటీ అకాడమీ నిలవడం గర్వకారణమని పాఠశాల డైరెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# బీడీ కార్మిక మహాసభను విజయవంతం చేయండి

చందుర్తి, నవంబర్ 21 ప్రభాతవార్త



నవంబర్ 24 వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే బీడీ కార్మిక మహాసభను విజయవంతం చేయాలని ఏఐటి యు సి జిల్లా బాధ్యులు కడారి రాములు అన్నారు, గురువారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు, బీడీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, బీడీ కార్మికుల ఖాతాలో కూలీ డబ్బులు వేసే విధానానికి స్వస్తి పలికి పాత పద్ధతిలో నేరుగా డబ్బులను అందజేయాలన్నారు, అర్హులైన బీడీ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలన్నారు, బీడి పరిశ్రమపై జీఎస్టీ తగ్గించాలన్నారు, బీడీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ఈ మహాసభను నిర్వహించడం జరుగు తుందన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు కేకే మహేందర్ రెడ్డి, బాలరాజు, టేకుమల్ల సమ్మయ్య గుంటి వేణు, గోవర్ధన్, సుతారి రాములు తదితరులు హాజరవుతున్నారని ఈ మహాసభకు పెద్ద ఎత్తున బీడీ కార్మికులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, అనసూర్య, వినోస్, భూమావ్వ, లక్ష్మీ, లలిత తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

బుగ్గారం, ప్రభాతవార్త :



మండలంలోని వెల్గొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాల, బాలికలు ఉపాద్యాయుని, ఉపాద్యాయులుగా వ్యవహరించి అలరించారు. బాల బాలికలు తరగతి గదిలో బోధించిన తీరు ఆకట్టుకుంది. బోధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రధానోపాద్యాయులు చంద్రశేఖర్రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. న్యాయ నిర్ణేతగా సిఆర్పి పురుషోత్తం వ్యవహరించారు. అనంతరం ప్రధానోపాద్యాయుడు మాట్లాడుతూ స్వయం పాలన దినోత్సవం విద్యార్థులో క్రమశిక్షణ, అంకితభావం అలవడుతుందని పేర్కొన్నారు. సభావేధికపై విద్యార్థులు జంకకుండా మాట్లాడడం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీనివాస్, రాజేశం, శారద, మంజుల, నర్సయ్య, కిరణ్కుమార్, అనిల్కుమార్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- జిల్లా మత్స్యపారిశ్రామిక డైరెక్టర్ క్రాంతికుమార్**

మంథని - ప్రభాతవార్త



మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా మత్స్యపారిశ్రామిక డైరెక్టర్, మంథని అద్యక్షుడు పోతరవేన క్రాంతికుమార్ అన్నారు. గురువారం మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మత్స్యకారుల ఆధ్వర్యంలో వేడకలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక బోయినిపేట గ్రామం నుండి మంథని అంబేడ్కర్ చౌరస్తావరకు చేపలు పట్టే వలలతో మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని మత్స్యకారులను ఆదుకోవటానికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మత్స్యకారులకు నాసిరకం చేపపిల్లలు కాకుండా నాణ్యతతోకూడిన చేపపిల ్లలను అందించాల న్నారు. మత్స్యకారులకు సంబంధించిన ఇన్సూరెన్సులో అదేవిధంగా చేయూత కోసం ప్రభుత్వం ఆలోచన చేసి మత్స్యకారుల ఉన్నతికి కావలసిన ప్రణాళికను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్బని సమ్మయ్య, పోలు కనకరాజు, అంకరి కుమార్, గందం వెంకటస్వామి, బయ్య రాజేష్, కుంట బద్రి, సబ్బని సంతు, బొజ్జ శ్రీనివాస్, డిష్ రాజు, పోలు శివ, మబ్బు నాగరాజు, గుండా సాగర్, పోలు కిష్ట, బయ్య జగదీష్, అంకరి శివతో పాటు మత్స్యకారులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## నవంబర్ 24న మంథనిలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

**- పాల్గొనున్న మంత్రి శ్రీదర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

ఈనెల 24న మంథని పట్టణంలోని శివకిరణ్‌గార్డెన్స్‌లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించ నున్నట్లు జిల్లా ఇంఛార్జీ పౌరసంబంధాల అధికారి జగన్ తెలిపారు. ఈ విజయోత్సవాల వేడుకలకు రాష్ట్ర మంత్రి శ్రీదర్‌బాబుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిదులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ విజయోత్సవ వేడుకల్లో కళాబృందం డప్పుల నాగరాజు సారథ్యంలో కళాకారులు వివిధ కళారూపాలతో ప్రభుత్వ కార్యక్రమాలు గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ కళాప్రదర్శనలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మంథని డివిజన్ ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చెకుముకి పోటీల్లో అడవి శ్రీరాంపూర్ విద్యార్థుల ప్రతిభ

**- గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత**

ముత్తారంప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయంలో గురువారం మండల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో ఓడేడు అడవి శ్రీరాంపూర్ పోతారం ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 40 మార్కుల కు గాను 18 మార్కులు సాధించి అడవి శ్రీరాంపూర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ ఇరుగురాల ఓదెలు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఓదెలు మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక వారు ప్రతి ఏటా పాఠశాల స్థాయి. మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి ఏటా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ రావు. బద్రి శ్రీనివాస్, సునీల్ రెడ్డి గారు, సి ఆర్ ఓ చిగురు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని కూచిరాజ్ పల్లె శివారులో బాలాజీ రియల్ ఎస్టేట్ గెస్ట్ హౌస్ వద్ద గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు ను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం పోలీసులు పక్క సమాచారంతో మధ్యాహ్నం సమయంలో అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు చేతుల్లో నీలి రంగు కవర్లతో కనిపించగా పోలీసులను చూసి పారిపోయడానికి ప్రయత్నించగా కవర్లో ఏమి ఉందని అడగగా అందులో ఎండిపోయిన మొక్కలు మరియు పువ్వులు గల గంజాయి ఉందని తెలిపారు. అదుపులో తీసుకొని వారిని విచారించగా నక్క ప్రేమ్, గ్రామం కూచిరాజుపల్లి, మహమ్మద్ అర్షత్, గ్రామం లక్కేపూర్, వీరిద్దరికి గత ఐదు సంవత్సరాల నుండి గంజాయి తాగే అలవాటు ఉందని గంజాయిని కొనుక్కొని వచ్చి చిన్నచిన్న ప్యాకెట్ చేసి ఒక్కొక్క ప్యాకెట్ కు 500 కు అమ్మి డబ్బులు పంచుకునే వాళ్ళమని 20 రోజుల కిందట సమీర్ అనే అతని వద్ద మహారాష్ట్ర సిరివంచ నుంచి రెండు కిలోల గంజాయిని కొనుక్కొని వచ్చి స్నేహితులకు కొంత గంజాయి అమ్మి మిగిలిన గంజాయి మా వద్ద ఉంచుకొని తాగే వాళ్ళమని తెలిపారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని మంథని సీఐ బి రాజు తెలిపారు.

## బీర్‌పూర్ మండల గ్రామ కమిటీల ఏర్పాటు

**-పార్టీ బలోపేతం కొరకు ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి**

**-తాజా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కేంద్రంలో జిల్లా తాజా మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ పర్యాటంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నేతృత్వంలో బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్ గ్రామాల్లో పర్యటించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకుల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే ప్రయత్నంలో స్థానికంగా పార్టీ కోసం అవిశ్రాంతంగా శ్రమ చేస్తున్న నాయకులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క అభిమాని నిరంతరం పార్టీ శ్రేయస్సును కోరుతూ పార్టీని ముందుకు నడపాలని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి ఆపద ఉన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణలతో కలిసి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. బీర్‌పూర్ గ్రామ కమిటీలో భాగంగా అధ్యక్షులుగా గడ్డమిది రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా శనిగారపు సుదర్శన్, ఉపాధ్యాక్షులు చిగురు రాములును ఎన్నుకున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి కొల్ముల రమణ, బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

భీమారం, ప్రభాతవార్త :

ఈనెల 23,24 తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు భీమారం మండల గోవిందారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆస్పక్ హుస్సేన్ తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి. నవదీప్, పి. రిస్వంత్, కె. రాంచరణ్, సిహెచ్ నగేష్‌లు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, విద్యార్థునులను ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.




## కృష్ణవేణి లో ఉచిత వైద్య శిబిరం

రామగిరి ప్రభాతవార్త :



మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరి ఖని వారిచే ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని డాక్టర్ రేణుక, సిరి చందన, శివ కృష్ణ లచే ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా సుమారు 950 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విధ్యార్థులకు నోటి ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యం కు రక్ష అని తెలిపారు. దంత సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపి, ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఆరు నెలల కొకసారి దంత వైద్యున్ని కలవాలని సూచించారు. దంత సంభందిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా టూత్ పేస్ట్ మరియు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్తిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన జిడికే2 ఇంక్లైన్ రిటైర్డ్ పీఓఏ కొండు రవీందర్ రావు ప్రభుత్వ టీచర్ ప్రశాంతరాణి ల కుమారుడు కొండు అభినవ్ సౌమ్య ల వివాహం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి సంస్థ డైరెక్టర్( ఆపరేషన్స్ అండ్ ఈఅండ్ఏం) డి. సత్యనారాయణ రావు, ఓసీపీ1 ప్రాజెక్ట్ సి హెచ్ పి డిజిఎం కాశి విశ్వేశర రావు, రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఐఎన్టీయుసి నాయకులు జక్కుల దామోదర్ రావు, రాజేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

వార్తకు స్పందన

# లింగనిర్ధారణ అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు

-ప్రజల ప్రాణాలతో చెలగాట మాడవద్దు
-ప్రభుత్వాన్ని నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాసులకోసం కక్కుర్తి ఇదేచ్చేగా లింగ నిర్ధారణ పరీక్షలు, విచ్చలవిడిగా అభాషణ చేస్తున్న వైనం అనే కథనం వార్త తెలుగు జాతీయ దినపత్రిక లో ఈ నెల 13న ప్రచురితం కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ గురువారం ఆర్.ఎం.పి, పి.ఎం.పి, అధికారులతో,సమావేశం ఏర్పాటు చేశారు జగిత్యా ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జగిత్యాల జిల్లా స్థాయి ఆర్ఎంపి పిఎంపీలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తప్పుడు వైద్యం, అబార్షన్లు, ప్రసవాలు, కొన్ని రకాల సర్జరీలు చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అంతేగాకుండా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులను రోగులకు ఇస్తున్నారని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని ఆదేశించారు, మరియు ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలప్రకారం నడుచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ తెలిపారు . ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ అయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని... క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం,మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొంది. ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు సర్కారు సూచనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరియు ఎన్సిడి టీవీ కేసెస్ గుర్తించడంలో కూడా మీ వంతు సహకారం ఉండాలని తెలిపినారు. ఆర్ఎంపీలకు సూచనలివీ.. ఆర్ఎంపీలు స్వయంగా రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వడం లేదా ఇంజెక్షన్లు చేయడం వంటివి చేయరాదు..



రోగులకు వైద్య మందుల చీటీని (ప్రిస్క్రిప్షన్) రాయకూడదు.. రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించరాదు.. ఇన్పేషెంట్ వైద్యం చేయ కూడదు, ల్యాబ్లను నిర్వహించరాదు.. అబార్షన్లు, కాన్పుల వంటి హైరిస్క్ చికిత్సలు చేయరాదు. డాక్టర్ మాదిరిగానే చాలామంది నకిలీ డాక్టర్లు మానసిక ఔషధాల ప్రిస్క్రిప్షన్లోనూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తున్నారని తేలింది. అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ పి అర్చన, డాక్టర్ జైపాల్ రెడ్డి మరియు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ నూతనంగా నియమింపబడిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ గారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ రాజేశం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ,భూమేశ్వర్ హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య సహాయానికి చేయూత

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కట్ట నరేందర్ అనే ప్రైవేట్ డ్రైవర్ కుమార్తె గుండెకు రంధ్రం పడి హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. ఈ సందర్భంగా చిన్నారికి వైద్య సహాయం కోసం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు నవాబ్ పేట్ మాజీ సర్పంచ్ గాజుల ప్రసాద్ ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు. తండ్రి డ్రైవర్ నరేందర్ కు యాక్సిడెంట్ జరిగి నాలుగు నెలలుగా డ్యూటీకి వెళ్లడం లేదు. ప్రస్తుతం వారి దారి ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి. అందుకే దాతల సహకారం కోసం అర్థిస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆర్థిక సహాయం చేసి మంచి మనసుతో అమ్మాయి ప్రాణం నిలబెట్టగలరని వేడుకుంటున్నారు.

## ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో వివిధ హోదాలలో ఉన్న ఖాళీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయడం, ఓ.సి2 లోని డంపర్లు, డోజర్లలో ఎయిర్ కండిషనర్ మరమ్మత్తులు చేయడం, సెంటినరీ కాలనీ నుండి గోదావరి ఖని వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని 4 లైన్ల రహదారిగా విస్తరించడం, సెంటినరీ కాలనీలో ఎదుర్కొంటున్న నీటి సరఫరా సమస్యను అధిగమించడం, సి.హెచ్.పి. ఉద్యోగులకు 202324 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ ఇన్సెంటివ్ చెల్లించడం, నెలవారి ఇన్సెంటివ్ చెల్లించడం, ఉత్పత్తి నెలలలో ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం స్పెషల్ ఇన్సెంటివ్, అడ్రియాల గనిలో త్రాగునీటి సరఫరా కోసం అదనంగా ఇంకొక ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం, జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగుల కోసం నూతన ఫర్నిచర్, ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుండి సి.హెచ్.పి. మ్యాన్ వే వరకు ఉద్యోగుల రాకపోకల కోసం ప్రత్యేక దారి ఏర్పాటు చేయడం, ప్రస్తుత ప్రధాన రహదారి ఎత్తుకు అనుగుణంగా వివిధ కాలనీల అంతర్గత రోడ్లు నిర్మించడం, ఇ.పి.ఆపరేటర్లకు గ్రేడ్ పదోన్నతి కల్పించడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు కొలిపాక నాగేశ్వరరావు, సీహెచ్.వెంకటరమణ, డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడిగా ఎరవెల్లి నాగరాజు


కోనరావుపేట ప్రభాతవార్త :




కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎరవెల్లి నాగరాజు బారత కమ్యూనిస్టుపార్టీ (ఎం) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని బీవై నగర్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 19, 20 తేదీలలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి నాగరాజు ఎస్ఎఫ్ఐ. విద్యార్థి ఉద్యమంలో విద్యారంగ సమస్యల పైన క్రియాశీలక పోరాటాలు చేసి గుర్తింపు పొందారు. సుద్దాల గ్రామ ప్రజాప్రతినిధి ఉపసర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పని చేసి కోనరావుపేట పోడు భూముల సమస్యల పైన పోరాటాలు నిర్వహించడంలో ముందున్నారు. కేవీపీఎస్ జిల్లా సెక్రటరీ గా సామాజిక ఉద్యమంలో దళితులపైన పైన దాడులకు వ్యతిరేకంగా జిల్లాలో అనేక ఉద్యమాలు జిల్లాలో నిర్వహించారు. ఉద్యమ నాయకుడిగా గుర్తింపుతో తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి. జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు ఖితెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి.. ఉద్యమాలకు కృషి చేస్తానన్నారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్ బ్యాటరీలో చెలరేగిన మంటలు తప్పిన ప్రమాదం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామానికి చెందిన భేతీ తిరుపతి రెడ్డి వ్యక్తి టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్ మూడు నెలల క్రితం కొనుగోలు చేశారు గురువారం ఉదయం తన ఇంటి కాంపౌండ్ లోపల స్కూటర్ కు చార్జింగ్ ఎప్పటిలాగే పెట్టాడు చార్జింగ్ పెట్టిన తర్వాత ఒక్కసారిగా బైక్ బ్యాటరీ పేలి మంటలు తీవ్రంగా వ్యాపించాయి ఈ మంటలలో ఇంటి తలుపులు పాక్షికంగా ధ్వంసం కాగా బైక్ పూర్తిగా కాలిపోయింది సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్ ధర అధికంగా ఉండడంతో ద్విచక్ర వినియోగదారులు ఎలక్ట్రికల్ వెహికల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ మోటార్స్ కొనుగోళ్లకు ప్రాధాన్యమివ్వడంతో ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల అమ్మకాలు బాగా పెరిగాయి తరచుగా ఏదో ఒకచోట ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ పేలిన సంఘటనలు జరుగుతున్నాయి దీనితో కొనుగోలు దారుల్లో ఆందోళన మొదలైంది తాజాగా జగిత్యాల రూరల్ మండలం బాల పల్లిలో ఎలక్ట్రిక్ స్కూటర్ బ్యాటరీ వెళ్లిపోవడంతో జిల్లాలో ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పై ప్రభావం పడే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి ఇప్పటికైనా సదరు ఎలక్ట్రిక్ కంపెనీలు నాణ్యత ప్రమాణాలను పాటించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు

## మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చందుర్తి నవంబర్ 21 ప్రభాతవార్త:




చందుర్తి మండలం లింగంపేట మహోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు, విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం మంచి కార్యక్రమం అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మెంగలి కవిత, కముటం స్వప్న, ఇందూరి సౌమ్య, దురిశెట్టి లయ, ఎండి. పహిమ బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన పెగడపల్లి విద్యార్థి

పెగడపల్లి- ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రాచకొండ రాహుల్ పాఠశాలల రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రమేశ్ తెలిపారు. గల నెలలో వల్లంపల్లిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జిల్లా తరుపున అండర్-14 విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 23 నుండి 25 తేదిలలో హైదరబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి రాహుల్‌ను ప్రధానోపాధ్యాయులు లలిత, మండల విద్యాధికారి సులోచన, ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, శంకరయ్య, శ్రావణ్, జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవ రెడ్డి, శ్రీధర్, మంజు భార్గవి, అనురాధలు అభినంధించారు.



# జనవరి నాటికి మరో 950 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి**

**ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**

పెద్దపెలి ప్రభాతవార్త..

పెద్దపెల్లి జిల్లాలో మరో 950 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ జనవరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనవరి నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 950 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి .హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అది .కారులు తదితరులు పాల్గొ న్నారు.జిల్లా పౌర సంబం ధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.





## ధాన్యాన్ని సక్రమంగా దిగుమతి చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ**

సుల్తానాబాద్ ప్రభాతవార్త..

.రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మండలంలోని పూసాల గ్రామంలోని వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

కాల్వ శ్రీరాం పూర్ మండల కేంద్రం లో గురువారం పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం తూకం అయిన వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో త్వరగా జమ అవుతాయని తెలియజేశారు అనంతరం పాండవుల గుట్ట పైన ఉన్న వేద పాఠశాల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమం లో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్, తహసీల్దార్ ఎండీ. వకీల్, నాగార్జున, శంకర్,అజీమ్, పాల్గొన్నారు.



## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో వచ్చే డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ క్రీడా పోటీలను గురువారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అందరిలా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు.తాను రాజకీయాల్లోకి రాకముందే రోటరీ క్లబ్ ఆపీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ముగింపు సంబరాల్లో తనవంతుగా విజేతలకు బహుమతులను అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి డా.నరేష్,కౌన్సిలర్ చుక్క నవీన్,ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ లక్ష్మిరాం నాయక్,మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్,డివైఎస్‌వో రవికుమార్,జిల్కా బాలల సంరక్షణ అధికారి హరీష్,రెడ్‌క్రాస్‌సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గొడిసెల గంగాధర్,దివ్యాంగ సంఘ నాయకులు,లంకదాసరి శ్రీనివాస్,జాన్సన్ సత్యనారాయణ,పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకులో మాయాజాలం

**వినియోగదారుని కనీస సౌకర్యాలు కరువు**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల లో పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రతి రోజు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పెట్రోల్ బంకు



యజమానులు కనీస వసతులు కల్పించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు రాత్రి వేళల్లో 10 తరువాత అన్ని పెట్రోల్ బంకులు మూసి వేయడంతో అత్యవసర పరిస్థితుల్లో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొలతల విషయంలో పర్యవేక్షించాల్సిన పౌర సరఫరా శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో తూనికలు కొలతలలో అవకతవకలు జరుగుతున్నట్లు వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తప్ప పౌర సరఫరా శాఖ అధికారులు ఎటువంటి తనిఖీలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు దీనికి తోడు వర్కర్లు వాహనదారంతో మాటలు కలుపుతూ దృష్టి మలరించి అవకతవకలకు పాల్పడుతున్నారు ఈ మోసాలపై వారిని ప్రశ్నిస్తే వాహనదారులపై దురుసుగా ప్రవర్తించడం నిత్యం వాహనదారులతో గొడవ పడడమే నిత్య కృత్యంగా మారింది ఆయిల్ కంపెనీల అధికారులు పర్యవేక్షణ లోపం ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పెట్రోల్ పంప్ యజమానులకు ఆసరాగా మారింది

## అంగన్వాడీ సెంటర్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాయికల్ మండలంలోని మహితపూర్ అంగన్వాడీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన రిజిస్ట్రర్ నమోదు చేసుకున్నారా లేదా అని పరిశీలించారు.3,6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు,వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ అడగడం జరిగింది.రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను,వయస్సుకు తగ్గట్టుగా పొడవు,బరువు ఉన్నారా అని తెలుసుకున్నారు.పిల్లలకు పౌష్టికాహారం,బాలామృతం ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణీలు బాలింతలు ఎంతమంది ఉన్నారు.వారికి సంబంధించిన వివరాలు,వారికి పంపిణీ చేసే పౌష్టికాహారం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహితపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించారు.ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు,పూల మొక్కలు నాటాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్,ఈఈ ప్రేమ అబ్దుల్ రహమాన్,ఎమ్మార్వో,ఎంపిడివో ఎంపివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

